

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## కురియన్‌తో చంద్రబాబు భేటీ


3

## ఓకే గూగుల్!

సీఎం చంద్రబాబు ఆసక్తికర ట్వీట్

5

## ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి



- విశాఖనుంచే అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో భారత్ అనుసంధానం
- 2047 వికసిత్ భారత్‌లో భాగమే.. గూగుల్ చారిత్రక ఒప్పందం
- గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్ ఉద్ఘాటన

5

## వికసిత్ భారత్ సాధనలో సమష్టిగా కీలక పాత్ర పోషిద్దాం

- డిప్యూటీ సీఎం ట్వీట్‌కు సీఎం చంద్రబాబు రీట్వీట్
- గవర్నర్ ట్వీట్‌కు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి

3

# సాంకేతిక సువర్ణాధ్యాయం!





- భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు ఇది బలమైన అడుగు
- భారీ పెట్టుబడితో విశాఖకు గూగుల్ రావడం గర్వకారణం
- 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు హర్షం
- విశాఖకు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో వస్తోన్న గూగుల్
- దేశంలో తొలి ఏఐ డేటా హబ్ ప్రకటించిన టెక్ దిగ్గజం
- అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఎంవోయూ
- డేటా సెంటర్ ఏర్పాటును 'ఎక్స్'లో ప్రకటించిన సీఈఓ సుందర్ పిచాయ్
- వికసిత్ భారత్ లక్ష్యంవైపు సాంకేతికంగా ఇది తొలి అడుగు
- సుందర్ పిచాయ్ ట్వీట్‌కు హర్షాతిరేకంతో ప్రధాని మోదీ రీట్వీట్

2

# అప్పుడు మైక్రోసాఫ్ట్! ఇప్పుడు గూగుల్!!

- ఏపీ సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు
- ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారని వెల్లడి
- ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి
- విశాఖనుంచే అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో భారత్ అనుసంధానం
- 2047 వికసిత్ భారత్‌లో భాగమే.. గూగుల్ చారిత్రక ఒప్పందం
- గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్ ఉద్ఘాటన

3



# బ్రాండ్‌తోనే భారీ పెట్టుబడులు

- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ దేశానికే తలమానికం
- గూగుల్ రాక వెనుక ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర
- అధికారంలోకి రావడంతోనే గూగుల్‌ను సంప్రదించారు
- విద్య, వైద్యం, సేద్యం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు
- ఆనందంగా ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు
- 'గూగుల్' సాధనపై ముఖ్యమంత్రికి శుభాకాంక్షల వెల్లువ

5

# గ్లోబల్ టెక్ మ్యాప్‌పై ఏపీ మెరుపులు

- ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ ఏఐ హబ్ కీలకపాత్ర
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అత్యుత్తమ ప్రాజెక్ట్
- అధునాతన సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ముందున్నాం
- కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పాఠ్యాంశాలు
- విశాఖ గూగుల్ ఏఐ హబ్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి లోకేష్

4



## గూగుల్ రాక..

# ఏపీకి గేమ్ ఛేంజర్!

- నవ్యాంధ్ర సాంకేతిక రంగంలో నూతన అధ్యాయం
- రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమైన మైలురాయి
- టెక్నాలజీలో కొత్త శక్తి కేంద్రంగా ఆవిర్భవించనున్న విశాఖ
- ఏడాది నిరంతర కృషితో గూగుల్‌ని రప్పించిన మంత్రి లోకేష్

3

# సాంకేతిక సువర్ణాధ్యాయం!

- భారత డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్‌కు ఇది బలమైన అడుగు
- భారీ పెట్టుబడితో విశాఖకు గూగుల్ రావడం గర్వకారణం
- 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు హర్షం
- విశాఖకు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో వస్తోన్న గూగుల్
- దేశంలో తొలి ఏఐ డేటా హబ్ ప్రకటించిన టెక్ దిగ్గజం
- అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఎంవోయూ
- డేటా సెంటర్ ఏర్పాటును 'ఎక్స్'లో ప్రకటించిన సీఈఓ సుందర్ పిచాయ్
- వికసిత్ భారత్ లక్ష్యంవైపు సాంకేతికంగా ఇది తొలి అడుగు
- సుందర్ పిచాయ్ ట్వీట్‌కు హర్షాతిరేకంతో ప్రధాని మోదీ రీట్వీట్



గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఎంఓయూలో పాల్గొన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్.

ఢిల్లీ (చైతన్య రథం): విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. ప్రపంచాన్ని శాసిస్తున్న డేటా, ఏఐలాంటి రంగాల్లో విశాఖ నగరం కేంద్ర బిందువుకానుంది. ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖ వేదికగా భారీ పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించింది. అమెరికా వెలుపల అతిపెద్ద ఏఐ డేటా హబ్‌ను విశాలో ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. ఈమేరకు ఢిల్లీలో జరిగిన 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు రానున్న ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "వచ్చే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని గూగుల్ నిర్ణయించడం సంతోషం కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ భారీ పెట్టుబడి భారత డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్‌లో ఒక కొత్త అధ్యాయం. దేశంలో మొదటి గిగావాట్-స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావటం ఏపీకి గర్వకారణం. రియల్ టైమ్ డేటా, హిస్టారికల్ డేటాల సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారముంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని భారత్ వేగంగా అందిపుచ్చుకుంటుంది. ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రతీ కుటుంబానికీ దగ్గర చేసేలా ప్రయత్నిస్తాం. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ దశ మారింది. ఇప్పుడు విశాఖలో ఏఐ డేటా హబ్ రాకతో ఏపీ దశ మారుతుంది. ప్రధాని మోదీ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుంటారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు గురించి చెప్పగానే ఆయన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గ్లోబల్ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించే విషయమై ఆలోచన చేశారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌లకు ధన్యవాదాలు. ఇంతటి భారీ పెట్టుబడిని ఏపీకి తీసుకురావటంలో ప్రధాన పాత్ర పోషించిన ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

## డేటా సెంటర్ పాలసీతో ఏపీకి అతిపెద్ద గూగుల్ ఏఐ డేటా హబ్

విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేయబోతున్నట్టు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ కెపాసిటీ, సబ్ సీ గేట్ వే సహా భారీస్థాయి ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్టు తెలిపారు. దేశ ప్రగతిలో ఈ పెట్టుబడి, ఏఐ డేటా సెంటర్ కీలకంగా మారబోతున్నట్టు సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీతో మాట్లాడినట్టు సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఈ ట్వీట్‌పై స్పందించిన ప్రధాని మోదీ విశాఖ నగరంలో గూగుల్ ఏఐ డేటా హబ్ ద్వారా టెక్నాలజీ అందరికీ చేరువవుతుందని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా భారత నిర్మాణంలో ఈ ఐటీ మౌలిక సదుపాయం కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు. ఇక భారత్ ఏఐ శక్తి పేరిట నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు ఈ ప్రాజెక్టుతో వివిధ రంగాలకు అవసరమైన సేవలు అందుతాయన్నారు. ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా అమల్లోకి రావటం దేశ ప్రగతిలో అత్యంత కీలకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. విజనరీ నేతలు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులాంటి వారి ఆలోచనలు తీసుకువచ్చిన విధానాలవల్ల ఈ ప్రాజెక్టు సాకారమైందన్నారు. ప్రోగ్రెసివ్ పాలసీలు, నిర్ణయాల్లో డైనమిజంవల్లే ఇది సాధ్యమంటూ.. కేంద్రంలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ తరహా సుపరిపాలన ఉందని వ్యాఖ్యానించారు. టెక్నాలజీకి ఎక్కువగా ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలు దేశప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్నాయని కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. దేశంలో డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటవుతున్నాయన్నారు. ఏఐ డేటా హబ్ ఏర్పాటుతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ మారుతుందని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వ్యాఖ్యానించారు. ఈ డేటా సెంటర్ ద్వారా వివిధ సంస్థలకు సరైన అవకాశాలు లభిస్తాయన్నారు. భారత్‌తోపాటు వివిధ దేశాలను అనుసంధానించేందుకు విశాఖలోని డేటా హబ్ వేదిక అవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఐటీ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, గూగుల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## విశాఖనుంచే ప్రపంచ దేశాలకు అనుసంధానం

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 2030నాటికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని భారత కరెన్సీలో (రూ.1.33 లక్షల కోట్లు) విశాఖలో పెట్టనుంది. అమెరికా వెలుపల ప్రపంచంలోనే భారీ పెట్టుబడిగా గూగుల్ సంస్థ స్పష్టం చేసింది. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్‌ను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్, యూట్యూబ్, క్లౌడ్, జీమెయిల్‌లాంటి సేవలను ఈ హబ్ ద్వారా అందించనుంది. భారతదేశంతోపాటు దక్షిణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా సహా ఆస్ట్రేలియాలాంటి దేశాలకు విశాఖ ఏఐ డేటా హబ్‌నుంచే గూగుల్ సేవలు అందనున్నాయి. మొత్తంగా విశాఖనుంచి 12 దేశాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను గూగుల్ సమకూర్చుకోనుంది. ఇందులో భాగంగా సబ్ సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రెండు మిలియన్ మైళ్లకంటే పొడవైన సబ్ సీ కేబుల్ ద్వారా ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రంగా విశాఖ మారనుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గూగుల్ యూజర్లకు మరింత వేగంగా సేవలందించేలా ఈ ఏఐ డేటా హబ్ సేవలు అందించనుంది.



# గూగుల్ రాక.. ఏపీకి గేమ్ ఛేంజర్!

- నవ్యాంధ్ర సాంకేతిక రంగంలో నూతన అధ్యాయం
- రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమైన మైలురాయి
- టెక్నాలజీలో కొత్త శక్తి కేంద్రంగా ఆవిర్భవించనున్న విశాఖ
- ఏడాది నిరంతర కృషితో గూగుల్‌ని రప్పించిన మంత్రి లోకేష్




అమరావతి (చైతన్యరథం): గూగుల్ క్లౌడ్ రాకతో ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విప్లవం ప్రారంభం కానుంది. నవ్యాంధ్రప్రదేశ్ సాంకేతిక రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ క్లౌడ్ రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడితో, 2 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబోతోంది. ఇది కేవలం పెట్టుబడి కాదు, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి ఫలితంగా ఈ అద్భుతమైన గ్లోబల్ పెట్టుబడి సాధ్యమైంది. 12 నెలల నిరంతర కృషితో, జాతీయ విధానాల్లో మార్పులు చేయించి రాష్ట్రానికి ఈ అవకాశాన్ని తీసుకురావడం మంత్రి లోకేష్ నాయకత్వం, సమర్థతకు నిదర్శనం. మంత్రి నారా లోకేష్ ఎంతో ముందు చూపుతో.. గత అక్టోబర్‌లో అమెరికాలోని గూగుల్ హెడ్ ఆఫీసును సందర్శించి వారి ఏఐ హబ్ ప్రణాళికలకు తగ్గట్లుగా ఏపీ వద్ద ఉన్న సౌకర్యాలు, విశాఖ సానుకూలత అంశాలను వివరించి..ఆ తర్వాత ఏడాది పాటు ఫాలో అప్ చేసి.. పెట్టుబడులను సాకారం చేశారు. అనేక అంశాల విషయంలో ఆ సంస్థను ఒప్పించి.. మెప్పించిన ఘనత పూర్తిగా మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతి పెద్ద, దేశంలో తొలి ఏఐ హబ్ విశాఖలో ఏర్పాటు కానుండటం ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ టెక్ మ్యాప్‌పై నిలబెట్టబోతోంది. విశాఖలో ఏర్పడబోయే సబ్ సీ కేబుల్ నెట్‌వర్క్ అంతర్జాతీయ కనెక్టివిటీకి నూతన గమ్యం కానుంది. వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలపై దీని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బాటలు వేస్తుంది.


హైదరాబాద్‌కి మైక్రోసాఫ్ట్ రాకతో దేశానికి టెక్ హబ్‌గా మారినట్లుగానే.. విశాఖలో గూగుల్ క్లౌడ్ రాకతో ఆంధ్రప్రదేశ్ భారత టెక్నాలజీకి నూతన శక్తి కేంద్రంగా నిలవబోతుంది. ఇది కేవలం రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశానికి గర్వకారణమైన మైలురాయి. ప్రపంచం నేడు "సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం" వైపు చూడటానికి ఇదే కారణం. ఈ చారిత్రాత్మక అడుగు – భవిష్యత్ తరాలకు ఆశ, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం నింపే డిజిటల్ ఆంధ్రప్రదేశ్ వైపు తొలి అడుగు.

ఇండస్ట్రీ వర్గాలు, ఐటీ వర్గాలు, ప్రభుత్వాలు, రాజకీయాల నేతల మధ్య ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. దేశంలో మొట్టమొదటి ఏఐ హబ్ విశాఖలో ఏర్పాటుకు ఒప్పందాలు జరగడం.. ఐదేళ్ల వ్యవధిలోనే 15 బిలియన్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించడం గేమ్ ఛేంజర్ అన్న అభిప్రాయం అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ అంశంపై అన్ని రంగాల్లోనూ నిపుణులు సానుకూలంగా స్పందిస్తున్నారు.

ఏఐ సూపర్ పవర్‌గా ఇండియా మారే అంశంలో మొదటి అడుగు ఘనంగా పడిందని చెబుతున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ హైటెక్ సిటీ తెలుగు వారి చరిత్రను మలుపు తిప్పింది. ఇప్పుడు వైజాగ్‌లో గూగుల్ డేటా సెంటర్ దానికి పదిరెట్లు శక్తివంతమైనది. గూగుల్ పెట్టుబడుల వల్ల .. విశాఖలో ఒక ఎకో సిస్టమ్ డెవలప్ అవుతుంది. దిగ్గజ కంపెనీలు, స్టార్టప్‌లు వస్తాయి.. ప్రపంచస్థాయి కంపెనీలు విశాఖలో ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ స్ఫూర్తి కొనసాగితే.. ముంబైతోనే విశాఖ పోటీ పడుతుందని.. దేశ ఉపాధి కేంద్రంగా మారుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వికసిత్ భారత్ సాధనలో సమష్టిగా కీలక పాత్ర పోషిద్దాం

- డిప్యూటీ సీఎం ట్వీట్‌కు సీఎం చంద్రబాబు రీట్వీట్
- గవర్నర్ ట్వీట్‌కు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్య రథం): భారత ప్రధాని నరేంద్ర మోదీజీ సంకల్పించిన వికసిత్ భారత్ దార్శనికతను సాధించడంలో కీలక పాత్ర పోషిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రీట్వీట్ చేశారు. "15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖలో గూగుల్ ఏఐ డాటా సెంటర్ ఏర్పాటుతో వికసింత్ భారత్ దిశగా గొప్ప అడుగు పడినట్టే"నంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. పవన్ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు రీట్వీట్ చేస్తూ.. "ప్రజా జీవితాలను మెరుగుపర్చడంలోనే టెక్నాలజీ యొక్క నిజమైన శక్తి, సామర్థ్యం నిభిడీకృతమై ఉంటుంది. భారతదేశ ఏఐ హబ్‌ను నిర్మించాలనే మన సమష్టి ప్రయత్నానికి ఈ క్షణం తొలి అడుగు పడినట్టే. మన యువత ప్రతిభ, కొత్త సాంకేతిక ఆవిష్కరణలతో ప్రజా జీవితాలను కొత్త గమనంలోకి తీసుకెళ్లడం ఉమ్మడి నిబద్ధతతోనే సాధ్యం. కలిసి, స్వర్ణాంధ్రకు మార్గం సుగమం చేద్దాం. తద్వారా.. ప్రధాని మోదీజీ సంకల్పించిన వికసిత భారత్ దార్శనికతను సాధించడంలో కీలక పాత్ర పోషిద్దాం" అని పేర్కొన్నార.

### గవర్నర్‌కు ధన్యవాదాలు

విశాఖపట్నం వేదికగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గిగావాట్ సామర్థ్యం కలిగిన ఏఐ డేటా సెంటర్ స్థాపనకు గూగుల్ ముందుకు రావడం హర్షదాయకమని, చారిత్రక ఘనత సాధించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేసిన ట్వీట్‌కు ముఖ్యమంతి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. గవర్నర్ ట్వీట్‌కు రీట్వీట్ చేస్తూ.. "గూగుల్ ఏఐ హబ్ ప్రారంభం ఆంధ్రప్రదేశ్ మరియు భారతదేశ డిజిటల్ వృద్ధికి ఒక నిర్ణయాత్మక క్షణం. ఈ విజయం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పౌరుడిదీ" అని రీట్వీట్‌లో పేర్కొన్నారు.

## కురియన్‌తో చంద్రబాబు భేటీ

ఢిల్లీ (చైతన్య రథం): గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన సమావేశంలో కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్‌ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ తో ఒప్పందం కదుర్చుకోనున్న సందర్భంలో ఈ సమావేశం జరిగింది. వైజాగ్‌ను ఏఐ సిటీగా మార్చేందుకు పునాదివేసే ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుండటం తెలిసిందే.



## అప్పుడు మైక్రోసాఫ్ట్! ఇప్పుడు గూగుల్!!

**ఏపీ సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు - ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారని వెల్లడి**

ఢిల్లీ (చైతన్య రథం): ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ భారీ పెట్టుబడితో విశాఖలో పెట్టడానికి సన్నద్ధం కావడంపై ఏపీ సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం గూగుల్‌ను సైతం ఇన్వైట్ చేసి విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఢిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తెచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తెస్తున్నాం. సాంకేతికతలో ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు సాక్షాత్కరిస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్టైమ్ డేటా కలెక్షన్లు ఇప్పుడు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది. 2047నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. అందుకే –హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదమిచ్చాం.

### ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితోపాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు.

హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీరంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలాకాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్ టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ– వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# గ్లోబల్ టెక్ మ్యాప్‌పై ఏపీ మెరుపు

- ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ ఏఐ హబ్ కీలకపాత్ర
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అత్యుత్తమ ప్రాజెక్ట్
- కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ముందున్నాం
- కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పాఠ్యాంశాలు
- విశాఖ గూగుల్ ఏఐ హబ్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి లోకేష్



న్యూఢిల్లీ (చైతన్యరథం): విశాఖ ఏఐ హబ్ కేవలం ఆంధ్రప్రదేశ్, గూగుల్‌కే కాదు... యావత్ భారతదేశంలోనే చరిత్రాత్మకమైనదిగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు. గూగుల్ డేటా సెంటర్ గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విస్తృతమైన సేవలను అందించబోతోందన్నారు. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముందుండి నడిపించడం గర్వకారణంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. న్యూడిల్లీలోని తాజ్ మాన్‌సింగ్ హెూటల్ లో విశాఖ ఏఐ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గూగుల్ ప్రతినిధి బృందం నడుమ మంగళవారం కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో ఏర్పాటుకానున్న ఏఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందించడం మాత్రమే కాదు... ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలసి పనిచేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చో ఈ ప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోంది. డేటా ఇంధనం అయితే, డేటా సెంటర్లు రిఫైనరీల లాంటివి. 12 నెలల్లో పూర్తవుతుందనకున్న ఏఐ హబ్ ఎంఓయూ ఒక నెల ఆలస్యమైంది. ఇది ఒక ఉత్సాహభరితమైన ప్రయాణం. ఈ మజిలీలో ఎందరో కనిపించని హీరోలు ఉన్నారు. గూగుల్ ఉన్నతాధికారులు వికాస్ కోలే, అలెక్స్, ఆశిష్, తదితరులంతా ఇందుకోసం ఎంతో కృషిచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల విజనరీ లీడర్ షిప్, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మార్గదర్శకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉంది. సమాచార,ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్ ఈ ప్రాజెక్ట్ రప్పించడానికి అద్భుతమైన సహకారం అందించారు. అందరి సమష్టి కృషితో భారతదేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ ఆవిష్కృతమైందని మంత్రి లోకేష్ అన్నారు.

## కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి

అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి. కృత్రిమ మేధస్సును (ఏఐ)ని స్వీకరించాలి. పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. గతంలో ఐటీ విప్లవం వల్ల భారత్ లాభపడింది.¯2ఖ విప్లవం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల రూపురేఖలు మార్చింది. ఇప్పుడు కృత్రిమ మేధస్సు (ఏఐ)తో కొత్తతరం నగరాలు అభివృద్ధి చెందబోతున్నాయి. అందుకే విద్యకు అంతటి ప్రాధాన్యమైన పాత్ర ఉంది.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయన్ని గ్రహించారు. అందుకే విద్య, ఐటీని ఒకే మంత్రిత్వ శాఖ కిందకు తెచ్చి, ఆ బాధ్యతలను నాకు అప్పగించారు. ఈ రెండు రంగాల్లో క్షేత్రస్థాయి నుంచీ అత్యుత్తమ ఫలితాలను తేవడమే నా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్ (RTG). దీనిద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## ఇంటికో పారిశ్రామికవేత్త..

ప్రతి కుటుంబం నుంచీ ఒక పారిశ్రామికవేత్త అన్న మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన నినాదానికి కార్యరూపం ఇవ్వడమే మా ధ్యేయం. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటే దానిని కచ్చితంగా అమలు చేస్తుంది. అటువంటి నిర్ణయం భారతదేశం, ప్రపంచానికి కూడా నమూనాగా మారుతుంది. మా లక్ష్యాలను అధిగమించేందుకు గూగుల్ మార్గదర్శకత్వం వహించి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. విశాఖ ఏఐ హబ్ మన యువతను తర్వాత తరం సాంకేతిక విప్లవానికి సిద్ధం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచో అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తోంది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మేం ఎల్లప్పుడూ ముందుంటాం, ఇప్పుడు మేం అదే చేస్తున్నాం. ఈ సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇప్పుడు 13 నెలల్లో మేము సాధించింది, వచ్చేసారి 12 నెలల్లోనే సాధిస్తాం. ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.













# బ్రాండ్‌తోనే భారీ పెట్టుబడులు

- విశాఖలో గూగుల్ డాటా సెంటర్ దేశానికే తలమానికం
- గూగుల్ రాక వెనుక ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర
- అధికారంలోకి రావడంతోనే గూగుల్‌ను సంప్రదించాం
- విద్య, వైద్యం, సేద్యం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు
- ఆనందంగా ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు
- 'గూగుల్' సాధనపై ముఖ్యమంత్రికి శుభాకాంక్షల వెల్లువ



అమరావతి (చైతన్య రథం): ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే 16 నెలల్లో భారీ పెట్టుబడులు సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు ఏపీ చరిత్రలోనే కాకుండా... దేశ ఐటీ చరిత్రలోనే పెద్ద మలుపు కానుందని ముఖ్యమంత్రి అభివర్ణించారు. హైదరాబాద్ దశ దిశ నాడు మైక్రోసాఫ్ట్‌తో మారిందని.. నేడు ఏపీలో గూగుల్ డాటా సెంటర్ ఆ పాత్ర పోషించనుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీకి గూగుల్ డాటా సెంటర్ రావడంలో ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించి... నిరంతరం ఫాలో అప్ చేయడంవల్లే లక్ష్యాన్ని చేరుకున్నామని సీఎం అన్నారు. ఢిల్లీలో గూగుల్ సంస్థ నిర్వహించిన భారత్ ఏఐ శక్తి సదస్సులో పాల్గొన్న అనంతరం అమరావతికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ అంటూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు.

**ఏఐ డాటా సెంటర్‌తో విద్య, వైద్య, సేద్యంలో కీలక మార్పులు**

ఏఐ డాటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇటువంటి సంస్థల రాకతో కలిగే మేలును ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. సామాన్యులకు సైతం డేటా సెంటర్ ప్రయోజనాలేంటో తెలిసేలా అవగాహన కల్పించాలని సూచించారు.

రాష్ట్రానికి వచ్చిన ఈ భారీ పెట్టుబడి తనకెంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. '30 ఏళ్ల క్రితం ఐటీని ప్రోత్సహించినప్పుడు నాడు సమాజంలో ఆ రంగంపై ఇంత అవగాహన, చర్చ, పోటీ లేదు. కానీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి ఉన్న అవకాశాలను నాడు ఊహించి ప్రణాళికలు అమలు చేశాం. దీనికోసం అనేక విమర్శలనూ ఎదుర్కొన్నాం. నాడు ముఖ్యమంత్రులు కంపెనీల కోసం విదేశాలకు వెళ్లి పెట్టుబడులు ఆకర్షించిన సందర్భాలు లేవు. అయితే విదేశాల్లో తిరిగి, దావోస్ పెట్టుబడుల సదస్సులకు వెళ్లి పరిశ్రమలు తెచ్చేందుకు పయత్నాలు చేశాం. అనేక ప్రయత్నాలతోనే హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ సహా అనేక కంపెనీలను తెచ్చి ఐటీకి పునాది వేశాం. నాడు మైక్రోసాఫ్ట్ వచ్చి హైదరాబాద్ ముఖచిత్రాన్నే మార్చేసింది. అనేక కంపెనీలు రావడానికి నాడు మైక్రోసాఫ్ట్ కారణమైంది. నేడు విశాఖకు వస్తున్న గూగుల్ ఏఐ డాటా సెంటర్ పెట్టుబడి కూడా అంతే ప్రభావాన్ని చూపుతుంది. విశాఖను ఐటీ హబ్‌గా చేసేందుకు మనం చేస్తున్న ప్రయత్నాల్లో ఇదో పెద్ద ముందడుగు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఓకే గూగుల్!

## సీఎం చంద్రబాబు ఆసక్తికర ట్వీట్




అమరావతి (చైతన్య రథం): ఓకే గూగుల్... సింక్రనైజ్ ఫర్ వికసిత్ భారత్ -అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. 'ఓకే గూగుల్' అనేది గూగుల్ అసిస్టెంట్‌ను ప్రారంభించే వాయిస్-యాక్టివేటెడ్ ట్రిగ్గర్. ఈ ట్రిగ్గర్‌ను వాడి చంద్రబాబు పెట్టిన పోస్ట్ ఆకట్టుకుంటోంది. 'గూగుల్ కమ్స్ టు ఏపీ' హ్యాష్‌ట్యాగ్‌తో చేసిన పోస్టులో ఆయన పలువురు ప్రముఖులను ట్యాగ్ చేశారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదర్చుకుంది. ఢిల్లీలోని తాజ్‌మాన్‌సింగ్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే, గూగుల్ క్లౌడ్ ఆసియా పసిఫిక్ విభాగం అధ్యక్షుడు కరణ్ బజ్వాలు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి

విశాఖనుంచే అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో భారత్ అనుసంధానం

2047 వికసిత్ భారత్‌లో భాగమే.. గూగుల్ చారిత్రక ఒప్పందం

గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్ ఉద్ఘాటన



న్యూఢిల్లీ (చైతన్య రథం): భారత ప్రభుత్వ సహకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్దతుతో విశాఖపట్నంలో నూతనంగా గిగావాట్ సామర్థ్యంగల ఏఐ హబ్ ఏర్పాటుకు నిర్ణయించాం. ఇది అమెరికా తర్వాత ప్రపంచంలో గూగుల్ నిర్మించబోయే అతిపెద్ద ఏఐ హబ్. రానున్న ఐదేళ్లలో విశాఖ ఏఐ హబ్ నిర్మాణానికి 15 బిలియన్ అమెరికన్ డాలర్లు (రూ.1,33,000 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నామని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్ ప్రకటించారు. ఢిల్లీలోని తాజ్ మాన్‌సింగ్ హోటల్‌లో మంగళవారం గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం, గూగుల్ టీం నడుమ చరిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది. కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రి అశ్వనీ వైష్టవ్, గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపాధ్యక్షుడు బికాష్ కొలే, ఆసియా ఫసిఫిక్ గూగుల్ క్లౌడ్ అధ్యక్షుడు కరణ్ బజ్వా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో థామస్ కురియన్ మాట్లాడుతూ... విశాఖలో ఏర్పాటు చేయబోయే ఏఐ హబ్‌ను... భవిష్యత్తులో మరిన్ని గిగావాట్లకు విస్తరిస్తామని ప్రకటించారు. "ఇది ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలలో ఉన్న ఏఐ సెంటర్ల నెట్‌వర్క్‌లో భాగంగా ఉంటుంది. భారతదేశంలో మేం నిర్మించే అతి పెద్ద ఏఐ కేంద్రమిది. దీనిద్వారా విశాఖపట్నాన్ని ప్రపంచస్థాయి కనెక్టివిటీ హబ్‌గా అభివృద్ధి చేయబోతున్నాం. ఇందుకోసం విశాఖపట్నంలో సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నాం. ఈ సబ్ సీ కేబుల్ నెట్‌వర్క్‌ను అంతర్జాతీయ నెట్‌వర్క్‌కు కనెక్ట్‌చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలతో అనుసంధానిస్తాం. ఏఐ టెక్నాలజీతో పాటుగా డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌నూ అందించబోతున్నాం. ఏఐ హబ్‌లో పూర్తి సాంకేతిక పరిష్కారాలు అందుబాటులో ఉంటాయి. దీనిలో టీపీయుఎస్ (టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లను) వాడుతాం, ఇవి ఏఐ ప్రాసెసింగ్‌కు బలం చేకూరుస్తాయి. ఇవి రెండింతల పవర్-ఎఫిషియన్స్‌తో పనిచేస్తాయి. స్థానికంగా డేటాను స్టోర్‌చేసి సావరిన్ ఏఐ అవసరాలు తీర్చేలా ఏఐ హబ్ పనిచేస్తుంది. జెమిని, ఇమాజిన్ వీవో, ఇంకా మా ఏఐ మోడళ్ళన్నింటితోపాటు యాప్ డెవలప్‌మెంట్ కోసం అవసరమైన ఏఐ ప్లాట్‌ఫామ్‌లను హబ్ అందిస్తుంది. దీనిద్వారా ఉద్యోగులు, వ్యాపారులు, యువత అందరి అవసరాలకు ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అందుబాటులోకి తీసుకురాగలమని భావిస్తున్నాం" అని కురియన్ వెల్లడించారు.

"ఏఐ హబ్‌లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ ఐకానిక్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ-మెయిల్, యాడ్స్, ఇతర సేవలు భారతదేశంనుంచే ప్రపంచానికి అందించే అవకాశముంది. భారతదేశానికి ఉత్తమ ఏఐ టెక్నాలజీని అందించడమే మా లక్ష్యం. వివిధ కంపెనీలకు సాంకేతిక సహకారాన్ని అందించడంతోపాటు ఇండియాలో నైపుణ్య శిక్షణ అందించి ఇక్కడ యువతను ప్రపంచస్థాయి ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దుతాం. భారత రెగ్యులేటరీ అవసరాలను తీర్చేలా టాలెంట్ పైప్‌లైన్ రూపొందిస్తాం. ఈ హబ్ ద్వారా భారతదేశానికి మాత్రమే కాకుండా ఆసియాతోపాటు ఇతర ప్రపంచ దేశాలకు సేవలు అందించేందుకు కనెక్టివిటీ నెట్‌వర్క్ ఏర్పరచడమే మా లక్ష్యం. గూగుల్ చాలాకాలంగా భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. భారత్‌లోని ఐదు కేంద్రాల్లో ప్రస్తుతం 14వేలమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఐదేళ్ల క్రితం మేం భారత్‌లో గూగుల్ క్లౌడ్ సొల్యూషన్స్ సేవలు ప్రారంభించాం. ఇప్పుడు న్యూఢిల్లీ, ముంబయిలో ఈ సేవలను అందిస్తున్నాం. గూగుల్ డివైస్‌లను భారత్‌లో తయారు చేస్తున్నాం. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాకు సహకారం అందిస్తున్న అందరికీ ధన్యవాదాలు. ఇది గూగుల్‌కు ఎంతో విశిష్టమైన రోజు. గూగుల్ తరపున భారత్ ప్రజలకు, సభలోని ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ఒప్పందం 2047 వికసిత్ భారత్‌లో మా భాగస్వామ్యంగా భావించాలి" అని థామస్ కురియన్ స్పష్టం చేశారు.








ఢిల్లీలో గూగుల్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం అమరావతి చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కి ఘన స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, నేతలు. 'థాంక్యూ సీఎం సార్', 'గూగుల్ కమ్స్ టు ఏపీ' నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ పెద్దఎత్తున స్వాగతం పలికారు.









## అగ్రస్థానంలో గూగుల్ ఏపీ హ్యాష్ టాగ్

ఏపీకి గూగుల్ రాక దేశవ్యాప్తంగా ట్రెండింగ్ అయింది. మంగళవారం దేశవ్యాప్తంగా మారుమోగింది. ఎక్స్‌లో 'గూగుల్ కమ్స్ టు ఏపీ' హ్యాష్ టాగ్ అగ్రస్థానంలో కొనసాగింది.

1 · Trending in India
#GoogleComesToAP
9,026 posts

2 · Trending in India
Andhra Pradesh
16.7K posts

3 · Politics · Trending
अजय मंडल
2,571 posts

4 · Trending in India
#GautamGambhir
1,182 posts

5 · Only on X · Trending
#CamelOnRoll
2,390 posts

6 · Trending in India
Visakhapatnam
17.3K posts

# చరిత్రలో నిలిచేలా ప్రధాని మోదీ కర్నూలు సభ



- ఐటీ కేంద్రంగా విశాఖ, డ్రోన్ హబ్‌గా కర్నూలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటన
- రూ.13,430 కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సమన్వయ కమిటీ భేటీలో మోదీ మహాసభ ఏర్పాట్లపై సమీక్ష

కర్నూలు (చైతన్యరథం): కర్నూలులో ఈ నెల 16వ తేదీన జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాసభ ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాలని అధికారులను, సభా కమిటీ సభ్యులను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు. మహాసభ ఏర్పాట్లపై మంగళవారం సభా ప్రాంగణం నున్నూరు, రాగ మయూరి గ్రీన్ హిల్స్‌లో, అనంతరం కర్నూలు స్టేట్ గెస్ట్ హౌస్‌లో మంత్రులు, కూటమి నాయకులతో మంగళవారం సమన్వయ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో పల్లా శ్రీనివాసరావు, మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, పొంగూరు నారాయణ, టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్, సభా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సభ విజయవంతం దిశగా జనసమీకరణ, బస్సుల సమీకరణ, కార్యకర్తల సమన్వయం, నియోజకవర్గాలవారీగా బాధ్యతల విభజన, బూత్ స్థాయి బృందాల ఏర్పాటు వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది.

ఈ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించి ఐటీ రంగంలో విప్లవం సృష్టించిన చంద్రబాబు, ఇప్పుడు విశాఖను ప్రపంచ స్థాయి ఐటీ హబ్‌గా తీర్చిదిద్దే సంకల్పంతో ముందుకెళ్తున్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌ను తీసుకువచ్చిన విజనరీ నాయకుడు, ఇప్పుడు విశాఖకు గూగుల్‌ను తీసుకురావడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక రాజధానిగా నిలబెడుతున్నారని ఉద్ఘాటించారు.

### డ్రోన్ హబ్‌గా కర్నూలు

సాంకేతికతతో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. కర్నూలును సాంకేతిక అభివృద్ధిలో కొత్త దశకు తీసుకెళ్లే ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తోంది. డ్రోన్ తయారీ, శిక్షణ, సేవల రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయి. రక్షణ, వ్యవసాయం, సర్వే, పారిశ్రామిక రంగాల్లో డ్రోన్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, కర్నూలును టెక్ ఇన్నోవేషన్ సిటీగా నిలబెడుతుంది. డ్రోన్ హబ్‌గా కర్నూలుని అభివృద్ధి చేస్తామని పల్లా తెలిపారు.

### శ్రీశైలానికి ప్రధాని

ప్రధాని నరేంద్ర మోదీ సభ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మలుపు అవుతుందన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఐక్యంగా కృషి చేయాలి.. అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేసి, సభను ప్రజాస్థాయిలో ఘనవిజయం చేయాలి అని పిలుపునిచ్చారు. అలాగే, ప్రధాని మోదీ 16న ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి, అనంతరం కర్నూలులో రూ.13,430 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ పర్యటనలో ప్రతి కార్యక్రమం సజావుగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం కావాలంటే అందరూ బాధ్యతగా వ్యవహరించాలని, సంబంధిత విభాగాలు, కూటమి నాయకులు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని పల్లా శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు.

### వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఏపీ కీలకపాత్ర

డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రియల్ టైమ్ డేటా కలెక్షన్లు ఇవన్నీ కొత్త ఆర్థిక వ్యవస్థకు పునాదులు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుంది. హార్డ్ వర్క్ కాదు – స్మార్ట్ వర్క్ అన్న నినాదంతో సీఎం చంద్రబాబు యువతకు కొత్త దిశ చూపిస్తున్నారు. ఈ క్రమంలో ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ రాష్ట్రంలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించడం ఎంతో సంతోషదాయకం అని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

అలానే, ప్రధాని సభలో వాహనాల రాకపోకలు, పార్కింగ్, వేదిక నిర్మాణం, కూర్చునే సదుపాయాలు, తాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలు, భద్రతా చర్యలు వంటి అంశాలను సమగ్రంగా సమీక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మహాసభ విజయవంతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పల్లా సూచించారు.



# ప్రధాని పర్యటన ప్రతిష్ఠాత్మకం

- **సమన్వయంతో సక్సెస్ చేద్దాం**
- **మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు**




కర్నూలు (చైతన్యరథం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన రాయలసీమకు ఎంతో ప్రతిష్ఠాత్మకమని, దీనిని గ్రాండ్ సక్సెస్ చేసేందుకు అందరూ కృషి చేయాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న మహాసభ ఏర్పాట్లపై కర్నూల్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహచర మంత్రులతో కలిసి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, జిల్లా ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన మన రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైనదన్నారు. ఈ సభలో వేలాదిమంది ప్రజలు పాల్గొనబోతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రవాణా, పార్కింగ్, నీరు, వైద్య సదుపాయాలు, భద్రత, వేదిక ఏర్పాట్లు, తదితర అంశాలపై అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభ విజయవంతం చేయడం మన అందరి బాధ్యత. ఏ విభాగం కూడా నిర్లక్ష్యం వహించకూడదు. ప్రతి శాఖ అధికారులూ, నాయకులూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలి. రోడ్లు, ట్రాఫిక్ మార్గాలు, వసతి, భద్రతా ఏర్పాట్లు సవ్యంగా ఉండేలా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రజలు సౌకర్యంగా సభ ప్రాంగణానికి చేరుకుని, తిరిగి సురక్షితంగా వెళ్లేలా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి పక్షాలన్నీ ఒకే దిశగా ఆలోచించి, సమన్వయ భావంతో పని చేయాలని సూచించారు. మనందరం ఒక జట్టుగా కృషి చేస్తేనే సభ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని అవకాశాలను తెస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ శ్రద్ధను, సమయాన్ని, కృషిని ఈ సభ విజయవంతానికి అంకితం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

**సమన్వయంతో పనిచేయాలి**

సమావేశంలో సభ ప్రాంగణం, వేదిక డిజైన్, ప్రజల రాకపోకల మార్గాలు, పార్కింగ్ జోన్లు, భద్రతా ఏర్పాట్లు, తదితర అంశాలపై సమీక్ష జరిగింది. అధికారులు తగిన సూచనలు అందించగా, అవసరమైన మార్పులపై చర్చించారు. ఈ సభలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషిస్తే, కర్నూలు సభను దేశం మొత్తానికి ఆదర్శంగా నిలబెట్టగలమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రవాణా సదుపాయాల సమర్థ నిర్వహణ, పోలీస్ యంత్రాంగం పర్యవేక్షణ, సభ నిర్వహణపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశం సందర్భంగా వాహనాల మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ఆయా విభాగాధిపతులతో చర్చించారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యం, సమయపాలనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి చిన్న అంశంలోనూ సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**సభా ప్రాంగణం పరిశీలన**

తదనంతరం సహచార మంత్రులు, స్థానిక ఎంపీ, ఉన్నతాధికారులతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, మీడియా సెంటర్, వీఐపీ మార్గాలు, అగ్నిమాపక సదుపాయాలు వంటి ఏర్పాట్లను పరిశీలించి సత్వరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం మోదీ పర్యటన రాష్ట్రానికి అభివృద్ధి దిశలో మరొక మైలురాయి అవుతుంది. కర్నూలు జిల్లా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఈ పర్యటనను ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు.

సహచర మంత్రులు సత్యకుమార్ యాదవ్, టీజీ భరత్, నిమ్మల రామానాయుడు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి ఏర్పాట్లను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు.

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్ శుభ పరిణామం

- **రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం**
- **ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ కృషితోనే..**
- **1.88 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**
- **మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



అమరావతి (చైతన్యరథం): దేశంలోనే అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ఒప్పందం శుభ పరిణామమని విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోనే అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ఒప్పందం శుభ పరిణామం. ఇది రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం, ఈ ఒప్పందం ఉత్తరాంధ్రను ప్రపంచ పటంలో నిలపనుంది. ఈ ఒప్పందంతో డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పాత్ర పోషించనుంది. ఈ ప్రాజెక్టుతో దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ హబ్‌గా, ఏఐ సిటీగా విశాఖ తయారవుతుంది. 15 బిలియన్ డాలర్లతో ఏర్పాటవుతున్న ఈ డేటా సెంటర్ సముద్ర గర్భంలో కేబులింగ్ ఏర్పాటు చేసి విశాఖ నుంచే ఇతర దేశాలకు కనెక్టివిటీ ఇస్తుంది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.88 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, సహకరించిన ప్రధాని మోదీకి విశాఖ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర గ్రామీణ ముఖచిత్రం మారేలా పల్లె పండగ 2.0

- **పల్లెల్లో పట్టణ స్థాయి అభివృద్ధికి ప్రణాళికలు**
- **సమీక్షా సమావేశంలో**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



అమరావతి (చైతన్యరథం): పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగించేలా పల్లె పండగ 2.0 ప్రణాళికలు ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ముఖచిత్రం సంపూర్ణంగా మారేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. త్వరలో ప్రారంభం కానున్న పల్లె పండుగ 2.0పై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం క్యాంపు కార్యాలయంలో పవన్ సమీక్ష నిర్వహించారు. రహదారుల అభివృద్ధి, నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతులు, గోశాలలు, మ్యాజిక్ డ్రైయిన్ల నిర్మాణం తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి

- **299 చెరువులను కృష్ణాజలాలతో నింపాం**
- **వైకాపా 5 ఏళ్లలో చేయలేనిది సంవత్సరంలోనే చేసి చూపించాం**
- **సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు**
- **జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



కర్నూలు (చైతన్యరథం): హంద్రీనీవా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని మొత్తం 517 చెరువులకు గాను 299 చెరువులని కృష్ణాజలాలతో నింపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీ నీవా నీరుతో చెరువులు నింపే కార్యక్రమానికి సంబంధించి కర్నూలు ఇరిగేషన్ సీఈ కార్యాలయంలో మంగళవారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులందరినీ ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. చివరన ఉన్న కుప్పం వరకు కృష్ణాజలాలు తరలి వెళ్ళడంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.

**వైసీపీ పాలనలో అంతులేని నిర్లక్ష్యం**

రాయలసీమకు గుండెకాయ అయిన హంద్రీనీవా ప్రాజెక్టని ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్లలో చేయనిది, కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసి చూపించిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్ల మొత్తం సామర్థ్యం 961 టీఎంసీలు కాగా ప్రస్తుతం 844 టీఎంసీలతో వాటిని నింపగలిగామన్నారు. అంటే 87.86% నీటిని నిల్వ చేయగలిగామని వివరించారు. అలాగే రాయలసీమలోని మొత్తం 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయన్నారు. ఈ కాలువలకు అనుబంధంగా 517 చెరువులు ఉన్నాయి. వీటిలో 174 చెరువులు పూర్తిగా, 125 చెరువులు పాక్షికంగా అంటే మొత్తం 299 చెరువులు నింపగలిగామన్నారు. మిగిలినవి ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి మాసానికల్లా నింపుతామన్నారు. ఈ కారణంగా ప్రస్తుతం రాయలసీమ చెరువుల్లో జలసిరి తాండవిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సమర్థ నాయకత్వంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న ఆయన ఆశయం మేరకు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నామన్నారు. ప్రతిష్ఠాత్మకమైన హంద్రీనీవాకు రూ.3,850కోట్లు రూపాయలు వెచ్చించడమే గాక 738 కిలో మీటర్ల మేర కృష్ణా జలాలను కుప్పం వరకు తీసుకెళ్లడం ఒక చరిత్రగా మంత్రి అభివర్ణించారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపే బాధ్యతను, పర్యవేక్షణను ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినట్లు రామానాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్కడున్న కలెక్టర్లు, తహసీల్దార్లు, వీఆర్వోలు అందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఆయన స్పష్టం చేశారు.

**జగన్ తీరని ద్రోహం**

ఈ ఆనంద సమయంలో రాయలసీమ ప్రజలు గత ప్రభుత్వ పనితీరుకు, కూటమి ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో సినిమా సెట్టింగులు, అద్దె ట్యాంకర్లు, అద్దె గేట్లు, బెంగళూరు నుంచి పూలు తెప్పించి నీటి వనరుల ప్రారంభోత్సవాలు నిర్వహించిన సంగతి, జగన్ హెలికాప్టర్ ఎక్కే సమయానికి ఆ నీరు ఆవిరి అయిపోయిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. రాయలసీమ ముద్దుబిడ్డనని చెప్పుకునే జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు తీరని ద్రోహం చేశాడని రామానాయుడు విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పింది చేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. వాస్తవాలన్నీ ప్రజలు కళ్ళారా చూసే విధంగా ఈ ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా ఉన్న సంగతి గమనించాలని రామానాయుడు విజ్ఞప్తి చేశారు.

**తిరుపతి కళ్యాణి డ్యామ్ వరకు..**

హంద్రీనీవా ప్రాజెక్టు రెండోదశగా మడకశిర బ్రాంచ్ కాలువ పనులన్నీ పూర్తి చేసి హిందూపురం, మడకశిర, పెనుగొండ నియోజవర్గాలకు నీరిస్తామన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి 400 కిలోమీటర్ల నుంచి 554 కిలోమీటర్ల వరకు అంటే అడివిపల్లి రిజర్వాయర్ నుంచి నీవా, అక్కడ నుంచి తిరుపతి కళ్యాణి డ్యామ్ వరకు అతి త్వరలో నీరు తీసుకెళ్లాలనేది ముఖ్యమంత్రి ఆశయంగా రామానాయుడు స్పష్టం చేశారు. తద్వారా రాయలసీమను రతనాల సీమ చేయాలని కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కృత నిశ్చయంతో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వర్‌రావు, ఈఎన్సీ నరసింహామూర్తి, ప్రాజెక్టు సీఈలు కబీర్ భాషా, నాగరాజు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ కల్తీ మద్యం ఆటలు సాగనివ్వం

- ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే కుట్రలు
- తప్పు చేసినోళ్లను వదిలే ప్రసక్తే లేదు
- ప్రజల ప్రాణాలతో జగన్‌రెడ్డి చెలగాటం
- సహజ మరణాలను దానికి ముడిపెడుతున్నారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం
- విజయవాడ మద్యం షాపులో ఆకస్మిక తనిఖీలు



విజయవాడ(చైతన్యరథం): ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర చేసి.. ఆ కుట్రలో వైసీపీ నేతలే చిక్కుకున్నారని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్సైజ్ కమిషనర్ సిహెచ్.శ్రీధర్‌తో కలిసి విజయవాడ సాంబమూర్తి రోడ్డులోని ఒక మదయం షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా కొన్ని మద్యం బాటిళ్లను స్కాన్ చేసి వాటి వివరాలు పరిశీలించారు. మద్యం కొనుగోలు దారులతో మాట్లాడి గత మద్యం, ప్రస్తుత మద్యం బ్రాండ్ల గురించి తెలుసుకున్నారు. ప్రతి కొనుగోలుదారుడికి పూర్తి స్వేచ్ఛనిచ్చి తాము కొనుగోలు చేసింది అసలైనదో..కల్తీనో తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లు రాష్ట్రంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు. కూటమి అధికారంలోకి రాగానే పారదర్శకమైన మద్యం పాలసీని తీసుకొచ్చాం. అత్యంత పారదర్శకంగా షాపుల కేటాయింపు నిర్వహించాం. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక వైసీపీ నేతలు కుట్రలకు తెరలేపారు. ఈ విషయాన్ని మద్యం కల్తీలో భాగస్వామిగా ఉన్న జనార్ధనరావు బయటపెట్టిన వీడియోలో కుట్ర కోణం స్పష్టంగా బయటపడింది. ఉద్దేశపూర్వకంగా ప్రతి మరణాన్ని కూడా మద్యం కేసుకు ముడిపెడుతున్నారని మండిపడ్డారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు. నెల్లూరులో డీహైడ్రేషన్ కారణంగా, మతిస్థిమితం లేక రోడ్డు పక్కన చనిపోయిన వారిని కల్తీ మద్యం కేసుకు ముడిపె ట్టారు. తాజాగా తిరుపతిలో ఒక వ్యక్తి కళ్లు తిరిగి పడిపోతే చనిపోయాడన్నారు. గుడివాడలో బీరు కొనుగోలు చేసిన గంట తర్వాత వచ్చి గ్యాస్ లేదు అంటూ హడావుడి చేశారు. గత ఐదేళ్లు రాష్ట్రంలోని మద్యం షాపులు మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని కుంభకోణం చేసినోళ్లు ఇప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. మొలకలచెరువులో కల్తీ ఘటన వెలుగులోకి రాగానే ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించాం. కల్తీ మద్యం కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ విచారిస్తాం. తప్పు చేసిన వాళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రశక్తే లేదు. మరోవైపు ఎవరైనా బెల్టు షాపు నిర్వహించాలని ప్రయత్నిస్తే బెల్టు తీస్తామని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ లైసెన్సు కలిగిన మద్యం షాపులో మాత్రమే మద్యం కొనుగోలు చేయాలి. ఎక్కడైనా అనుమానం కలిగితే తక్షణమే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

**తప్పులు చేసి ప్రభుత్వంపై అబద్ధాలా?**

జనార్దన్‌రావును ప్రలోభపెట్టి కల్తీ మద్యం తయారు చేయించి తర్వాత పట్టించుకోవడం మానేశారని అతనే చెప్పాడు. తప్పులు చేసి అబద్ధాలు చెప్పి, కులం మతం ప్రాంతం పేరుతో తప్పించుకోవాలని చూస్తే వదిలే ప్రసక్తే లేదు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడి.. కులాన్ని అడ్డు పెట్టుకుని రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోం. రాష్ట్రంలో నెలకొన్న కల్తీ మద్యం కేసు విచారణ అత్యంత పారదర్శ కంగా జరుగుతోంది. ప్రజల జీవితాలతో, ఆరోగ్యాలతో చెలగాటమాడేవారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి మద్యం షాపులో కూడా ఎక్సైజ్ సురక్షా యాప్‌పై అవగాహన కల్పించి ఎక్కువ మందితో డౌన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. బెల్టు షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఏ దశలో కూడా తప్పు జరగడానికి వీల్లేదని, తప్పు జరిగితే అందుకు శాఖలోని సిబ్బందిపైనా కఠిన చర్యలకు వెనకడుగు వేయొద్దని సూచించారు.

## గూగుల్‌తో మారనున్న ఏపీ ముఖచిత్రం

**చంద్రబాబు శ్రమకు నిదర్శనం: రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మ కమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో మైక్రో సాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరా బాద్‌ను అభివృద్ధి చేశారు. నేడు విశాఖకు గూగుల్‌ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ చిత్రాన్ని మార్చనున్నారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందని ప్రశంసలు కురిపించారు. పరిశ్రమ లకు అనుకూలమైన వాతావరణం, సమర్ధ వంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయి. చంద్రబాబు, లోకేష్ రాత్రింబ వళ్లు కష్టపడుతూ వివిధ కంపెనీల ప్రతినిధులతో గంటల కొద్ది చర్చల జరిపి రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొస్తున్నారు. ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిం చడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయి. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అంద నున్నాయి. సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందని తెలిపారు.

## జోగి రమేష్ అసాంఘిక శక్తి

- అద్దేపల్లితో కలిసి కల్తీ మద్యం నాటకాలు
- జగన్ డైరెక్షన్‌లోనే వారిద్దరూ వ్యాపారం
- ఆయనతో పాటు జగన్‌ను అరెస్ట్ చేయాలి
- గత ప్రభుత్వంలో కుంభకోణం నుంచి
- ప్రజల దృష్టి మళ్లించడానికి వైసీపీ కుట్రలు
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జోగి రమేష్ అనే అసాంఘిక శక్తి చంద్రబాబుకు చెడ్డ పేరు తెచ్చేందుకు చిత్తూరు జిల్లాలో తన చిన్ననాటి స్నేహితు డైన అద్దేపల్లి జనార్ధనరావుతో కలిసి కల్తీ మద్యం వ్యాపారం డ్రామాను ఆడారు. కల్తీ మద్యం తయారు చేసిన జయ చంద్రా రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వెంటనే జోగి రమేష్ ఇబ్ర హీం పట్నంలో కల్తీ మద్యం తయారవుతోందని ప్రభుత్వంపై నిందలు వేయడానికి కుట్ర పన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌లను చెడ్డవారిగా చిత్రీకరించడమే జోగి రమేష్ పనిగా పెట్టుకు న్నాడు. అద్దేపల్లి జనార్ధనరావుతో జోగి రమేష్‌కు స్నేహం ఉందని అతనే స్వయంగా అంగీకరించాడు. నాకు అద్దేపల్లి జనార్ధనరావుకు ఏ సంబంధం అని ప్రశ్నించారు. అద్దేపల్లికి సంబంధించిన ఏఎన్ఆర్ బార్ ప్రజలకు ఇబ్బంది కలిగించిందని ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేశాను. 24వ తేదీన ఆఫ్రికాకు వెళ్లాల్సిన అద్దేపల్లి జనార్ధనరావు 23న సాయంత్రం 8:30 నుంచి 9:30 వరకు జోగి రమేష్ ఇంటిలో మాట్లాడు కున్నారు. జోగి రమేష్ ఇంటి సీసీ కెమెరాలు బయటపెట్టితే నిజాలు తెలుస్తాయి. గుమ్మడి కాయల దొంగలు ఎవరు అంటే భుజాలు తడుముకునేలా జోగి రమేష్ వ్యవహారం ఉంది. తంబళపల్లి, ములకలచెరువులో కల్తీ మద్యం గురించి జోగి రమేష్ అనుచరుడు సురేష్ ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చింది వాస్తవం కదా? అని ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం జోగి కనుసన్నల్లోనే జరిగింది. రాష్ట్రానికి పెట్టుబ డులు రాకుండా చేసే జోగి రమేష్ కుట్రలపై రాజద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కుట్రలు చేసి టీడీపీ నాయకులపై నిందలు వేయడం వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. జగన్‌రెడ్డి పాలనలో జరిగిన కల్తీ మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కల్తీ మద్యం డ్రామాను తెరపైకి తెచ్చారు. మంత్రి పదవి కోసం చంద్రబాబు ఇంటిపైకి వెళ్లిన జోగి రమేష్‌ను ఇప్పుడు జగన్ కల్తీ మద్యంలో భాగస్వామిని చేశాడు. కల్తీ మద్యం కుంభకోణంలో జగన్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. జగన్ డైరెక్షన్ లోనే జోగి రమేష్, అద్దేపల్లి జనార్ధన రావు కల్తీ మద్యం వ్యాపారం చేశారు. కల్తీ మద్యం జరగకుండా కూటమి ప్రభు త్వం సురక్ష యాప్‌ను తీసుకొచ్చింది. 2019 ఎన్నికల ముందు నారాసుర రక్త చరిత్ర, కోడికత్తి డ్రామాలు ఆడారు.. 2024 ఎన్నికల ముందు గులకరాయి డ్రామాలు ఆడారు.. ప్రతిసారీ ఏదో ఒక డ్రామాతో టీడీపీ నేతలపై నిందలు వేయడం వారి అలవాటుగా మారింది. రాష్ట్రంలో ఎక్కడైనా మరణాలు జరిగినా, అనారోగ్యంతో చనిపోయినా, యాచకులు చనిపోయినా అది కల్తీ మద్యం వల్లే అని వైసీపీ నేతలు చెబుతున్నారు. జగన్ రెడ్డి పాలనలో జరిగిన మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి వైసీపీ కుట్రలు చేస్తోంది. గతంలో అమరావతి భూసేకరణ సమయం లో వైసీపీ మాజీ ఎంపీ నందిగామ సురేష్ అరటి తోటలు దగ్ధం చేశారు.. 2024లో ప్రకాశం బ్యారేజ్‌ను ఇనుప బోట్లతో కూల్చే ప్రయత్నం చేసి అమరావతి మునిగిపోతుందని ఫేక్ ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలో 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ క్లౌడ్ దేశంలో తొలిసారిగా మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడం చారిత్రక విజయం. ఉత్తరాంధ్రలో డేటా సెంటర్లు, ఐటీ పరిశ్రమలు తీసుకురావడం జరుగుతోంది. రాయలసీమకు పరిశ్రమలు తీసుకురావ డం జరుగుతోంది. అమరావతిని అభివృద్ధి చేయడం జరుగుతోంది. నిజమైన వికేంద్రీకరణ అంటే ఇదే. కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలని వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు.

## ఇంటిని కూల్చేసి వైసీపీ నేతల దౌర్జన్యం

**ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు - కువైట్‌లో చిక్కుకున్నా కాపాడండి**
**విడిపించాలని యువకుడి వినతి**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఏపీ టెక్నాల జీ సర్వీసెస్ లిమిటెడ్ చైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ, గుంటూరు జిల్లా డీసీఎమ్ఎస్ చైర్మన్ వడ్రానం హరిబాబు అర్జీలు స్వీకరిం చారు. అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం మజరా బాలినా యినిపల్లి గ్రామానికి చెందిన రఘు తమ గ్రామంలో సర్వే నెంబర్ 810లోని 0.05 సెంట్ల స్థలం గత 40 సంవత్సరాలుగా తన ఆధీనంలో ఉంచుకుని కుటుంబంతో నివసిస్తూ తన కులవృత్తి అయిన చాకలి వృత్తితో జీవనం సాగిస్తున్నాను. అయితే 2023 సంవత్సరంలో వైసీపీ నాయకులు రాజకీయ కక్షతో కుట్ర పన్ని తన ఇంటిని కూలదోసి తన భార్య, పిల్లలను వీధి బాట పట్టించా రు. జీవించడానికి మార్గం లేక బాడుగ ఇంట్లో నివసిస్తున్నాను. మదనపల్లి ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేస్తే ఆయన సమస్యను పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. అయితే అధికారులు సర్వే చేయడానికి ప్రయత్నించగానే వైసీపీ నాయకులు మళ్లీ దౌర్జన్యానికి పాల్పడి సర్వేను అడ్డుకుంటున్నారు. వారిపై చర్యలు తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

***కువైట్‌లో చిక్కుకున్న యువకుడు***

పల్నాడు జిల్లా మాచర్ల మండలం గన్నవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన కుటుంబ భవిష్యత్తు కోసం 2015 సెప్టెంబర్ 8న ఉద్యోగం కోసం కువైట్ దేశానికి వెళ్లాను. అయితే అక్కడకు చేరుకున్న తర్వాత వాగ్దానం చేసిన ఉద్యోగం ఇవ్వకపోగా బలవంతంగా తక్కువ వేతనంతో దారుణ పరిస్థితుల్లో పని చేయిస్తున్నారు. పాస్‌పోర్ట్‌ను యజమానులు స్వాధీనం చేసుకుని తిరిగి ఇవ్వమని అడిగితే బెది రింపులకు గురి చేస్తున్నారు. తిండి, నివాసం లేక తీవ్ర ఇబ్బం దుల్లో రోజులు గడుపుతున్నాను. స్థానిక పోలీసులు తనపై తప్పుడు కేసులు నమోదు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుని స్వదేశానికి వచ్చేలా సాయం చేయాలని కోరాడు.

***పాస్‌పుస్తకాలు ఇవ్వాలి***

పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు సర్వే నెం.504/33 వైఎల్‌లో ఉన్న య.115.46 సెంట్ల చుక్కల భూమిలో గత 50ఏళ్లుగా సాగు చేస్తూ ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తున్నాం. ఆర్.ఎస్.ఆర్ రిజిస్టర్ ప్రకారం చుక్కల భూమిగా నమోదై ఉంది. గతంలో సదరు సర్వే నెంబరు లోని య.26.58 సెంట్లకు పట్టాలు జారీ కాగా, ఇంకాయ.88.88 సెంట్లు నిల్వ భూమిగా ఉంది. భూమిపై ఎటువంటి ఆక్షేపణలు లేకుండా సాగు చేస్తున్నం దున సదరు భూమిని కొలిచి పట్టాదారు పాస్‌బుక్‌లు, పట్టాలు జారీ చేయాలని కోరారు.

***వైసీపీ నేతలు వేధిస్తున్నారు***

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం రామపురం గ్రామానికి చెందిన సురేష్‌బాబు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత పంచాయితీ ఎన్నికలలో టీడీపీ తరపున పోటీ చేసినందుకు వైసీపీ అనుచరులు కక్షతో తమ ఇంటికి వెళ్లే దారిని పూర్తిగా మూసివే శారు. ఈ దారి తమ కుటుంబం కలిసి వదులుకున్న మార్గం. ఎన్నిసార్లు అధికారులు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దారి లేకపోవడంతో తను ఆ ఇంటిని వదిలి వేరొక ఇంట్లో నివాసం ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు నీటి కాలువ సమస్య తో పొరుగువారి పంటలు నాశనం అవుతుండగా అదే కారణంగా తనపై అక్రమ కేసు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# గూగుల్‌తో ఒప్పందం చారిత్రాత్మకం

**ఉత్తరాంధ్రలో అభివృద్ధిలో నూతన యుగం : వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి(చైతన్యరథం): గూగుల్‌తో ఏపీ ప్రభుత్వ చారిత్రక ఒప్పందం చారిత్రాత్మక ఘట్టమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దూర దృష్టి ఫలితమన్నారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఉత్తరాంధ్రలో అభివృద్ధి నూతన యుగం ప్రారంభమైందన్నారు. ప్రపంచ పటం లో విశాఖకు కొత్త గుర్తింపు రానుంది. 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలగబోతున్నాయి. టెక్నాలజీ, ఉద్యోగాలు, అభివృద్ధి కేంద్రంగా విశాఖ రూపుదిద్దుకోనుంది. సీఎం చంద్రబా బు సాంకేతిక దృష్టితోనే ఏపీకి గూగుల్ లాంటి మహా సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. రియల్ టైమ్, హిస్టారికల్ డేటాతో వేగం గా నిర్ణయాలు తీసుకునే కొత్త యుగం ప్రారంభమైంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఆలోచనతోనే అభివృద్ధి కొత్త దిశలోకి అడుగుపెట్టాం. వచ్చే ఫిబ్రవరిలో గ్లోబల్ ఏకైక కాన్ఫరెన్స్ నిర్వహ ణకు సీఎం చంద్రబాబు ఆలోచన ప్రగతిశీలం. టెక్నాలజీ అంది పుచ్చుకోవటంలో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి కుటుంబానికి ఏఐ సాంకేతికతను చేరవేయాలన్న సీఎం చంద్రబాబు సంకల్పం అభినందనీయం. ఉత్తరాంధ్ర ప్రజలకు ఇది గర్వకారణమైన రోజని ప్రశంసించారు.

# ఏపీ అభివృద్ధిలో గూగుల్ గేమ్ ఛేంజర్

**చంద్రబాబు, లోకేష్ కృషి ప్రశంసనీయం: ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



అమరావతి(చైతన్యరథం): గూగుల్‌తో చారిత్రక ఒప్పందం చేసుకోవడంపై ఆర్అండ్‌బీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో యువనేత లోకేష్ కృషితో ఏపీకి గూగుల్ కంపెనీ రావడం అభినందనీయమని ప్రశంసించారు. అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రతిష్టను తిరిగి నిలబెట్టి పెట్టుబడుల హబ్‌గా ఏపీని తీర్చి దిద్దడంలో లోకేష్ కృషి అనిర్వచనీయమని తెలిపారు. చంద్రబాబు, లోకేష్ ఆధ్వర్యంలో కేవలం 15 నెలల కాలంలో 7 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలప డం, 6.2 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు పడటం రాష్ట్ర చరిత్రలోనే ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో గూగుల్ రాక ఒక గేమ్ ఛేంజర్. ప్రతిష్టాత్మక గూగుల్ రాకతో.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద కొనసాగనుందని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నాయ కత్వంలో ఏపీలో పెట్టుబడులకు సాను కూల వాతావరణం ఏర్పడిందని, భవిష్యత్తులో పెట్టుబడులు పెట్టేందుకు గ్లోబల్ స్థాయి కంపెనీలు పోటీపడే పరిస్థితి నెల కొంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయక త్వంలో సుస్థిరమైన ప్రభుత్వం ద్వారా పెట్టుబడిదారుల విశ్వాసం గెలుచుకోగలుగుతున్నాం. ఇటువంటి సుస్థిరమైన, నమ్మకమైన ప్రభుత్వం సుధీర్ఘకాలం రాష్ట్రంలో కొనసాగడం ద్వారానే అన్ని వర్గాల్లో నమ్మకం మరింత పెంపొందించగలమని తెలిపారు.

# ప్రధాని మోదీ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

**మంత్రులు మండిపల్లి, నారాయణ సమీక్షలు: సభకు 3,300 బస్సులు..ఆర్టీసీ నిర్ణయం**

అమరావతి (చైతన్యరథం): ప్రధాని మోదీ ఈ నెల 16న కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటన సందర్భంగా అందుకు సంబంధించిన ఏర్పాట్లను రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పురపాలక మంత్రి పి.నారాయణ స్వయంగా పర్యవేక్షిస్తు న్నారు. ఇద్దరు మంత్రులు ఉదయం నుంచే కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారు. మోదీ పర్యటనకు సంబంధించి ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. పర్యటన దృష్ట్యా మొత్తం 3,300 బస్సులు అందుబాటులో ఉంచాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. కర్నూలు జిల్లా నన్నూరులో జరగనున్న ప్రధాని సభకు 3,070 ఆర్టీసీ బస్సులు కేటాయించగా, పలు నియోజ కవర్గాల నుంచి సభా ప్రాంగణానికి ప్రజల తరలింపునకు ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా ప్రధాని శ్రీశైలం పర్యటన దృష్ట్యా 150 బస్సులు, పోలీసు..భద్రతా సిబ్బంది తరలింపునకు 80 బస్సులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఉపయోగించబోయే అన్ని వాహనాలు పూర్తి ఫిట్‌నెస్ కలిగినవిగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.




# అమరావతిలో తొలి శాశ్వత భవనం

**- సీఆర్డీఏ కార్యాలయం ప్రారంభం**

**- భూతల స్వర్గాన్ని తలపించేలా నిర్మాణం**

**- రూ.257 కోట్లతో..ప్రత్యేకతలు ఇవే..**

**- ఒకే రాష్ట్రం..ఒకే రాజధాని- అభివృద్ధి**

కేంద్రీకరణ దిశగా విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల వైపురాష్ట్రం పరుగులు తీస్తోంది. వైసీపీ పాలనలో విధ్వంసానికి గురైన అమరావతి.. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రులు గర్వించే రాజధానిగా..ప్రపంచం మెచ్చే నగరంగా అవతరిస్తోంది. అమరావతిలో తొలిసారిగా పూర్తి స్థాయిలో నిర్మిం చిన సీఆర్డీఏ భవనాన్ని చంద్రబాబు ఈనెల 13 తేదీన అమరావతి రైతులతో కలిసి ప్రారంభించారు. 3.07 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ఈ భవనం.. రూ.257 కోట్ల ఖర్చుతో జీ ప్లస్ 7 నిర్మాణ శైలిలో నిర్మించారు. జగన్ విధ్వంస రాజకీయాలకు ప్రతీకగా అమరావతి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టింది. 8 నెలలుగా ప్రతిరోజూ 500 మందికి పైగా కార్మికులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు నిరాటంకంగా పనిచేసి అనుకున్న తేదీకీ భవనం పూర్తి చేశారు. పురపాలక శాఖకు చెందిన అన్ని విభాగాలను ఒకే చోటు కు తెచ్చేందుకు సీఆర్డీఏ కార్యాలయం ఎదుట నాలుగు భవనాలు నిర్మిస్తున్నారు. మూడు భవనాల పనులు తుది దశకు చేరుకున్నాయి.

**సీఆర్డీఏ భవన ప్రత్యేకతలు**

- 4.32 ఎకరాల్లో ఉండే ఈ భవనం ‘ా’ అక్షరంతో ఎలివేషన్ వస్తుంది.
- జీ ప్లస్ 7 అంతస్తులో భవనం నిర్మాణం
- భవనం ముందు ఎత్తైనా జాతీయ జెండా
- 0.88 ఎకరాలు గ్రీనరీ జోన్
- గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్ రావడం మరో ప్రత్యేకత
- 44 శాతం విద్యుత్, 66% నీటి పొదుపు చర్యలు
- ప్రధాన కార్యాలయ భవనాన్ని 0.73 ఎకరాల్లో నిర్మించారు.
- గ్రీన్ జోన్ కింద 0.88 ఎకరాలు
- పార్కింగ్ కోసం 136 ఎకరాలు కేటాయించారు. ఇందులో 176 కార్లు, 176 ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసే అవకాశం ఉంటుంది.
- 0.36 ఎకరాలు ఖాళీ స్థలం కింద ఉంచారు. ఏసీ, పవర్ ఎస్టీపీల కోసం 0.39 ఎకరాలు వినియోగించారు.
- అదనంగా 3.07 ఎకరాల్లో ఒక్కోటి 41,500 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న 4ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్స్(పీఈబీ) నిర్మాణాలను చేపట్టారు.
- గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**అమరావతి రైతుల సహకారం మరువలేనిది**

సీఆర్‌డీఏ భవనం ప్రారంభం ద్వారా రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సీఆర్డీఏ ప్రారంభోత్సవంలో మాట్లాడిన ఆయన.. అమరావతి రైతులు చేసిన త్యాగానికి రెట్టింపు ఫలాలు దక్కేలా చేస్తామని హామీ ఇచ్చారు. భూ సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదని కొనియాడారు. అమరావతి ఓ మునిసిపా లిటీగా మిగిలిపోకూడదని.. త్వరలోనే భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశమవుతామని చెప్పారు. అంతా కలిసి రాజధా నిని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. రాజధాని రైతుల సమ స్యలు పరిష్కరించే బాధ్యత కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్ తీసుకుంటారని తెలిపారు. అప్పటికీ పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే తానే స్వయంగా పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.

**సైబరాబాద్ అనుభవంతో అమరావతి నిర్మాణం**

రాజధాని లేని రాష్ట్రంగా అప్పటి కాంగ్రెస్ పెద్దలు రాష్ట్రాన్ని విభజించారు. 2014లో సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం మొదలుపెట్టారు. రైతుల సహకారంతో భూ సమీకరణ చేశారు. హైకోర్టు, అసెంబ్లీ, కొన్ని కార్యాలయాలు తాత్కాలిక భవనాలు నిర్మించారు. మరికొన్ని భవనాలు నిర్మాణ దశలో ఉండగా.. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టింది. నిర్మాణ దశలో ఉన్న బిల్డింగ్‌లను అలానే వదిలిపెట్టింది. నిర్మాణానికి ఉపయోగించే ఇనుము, గులక రాళ్లు, ఇసుక, సిమెం ట్ వగైరా మెటీరీయల్‌ను వైసీపీ నాయకులు ఎత్తుకెళ్లారు. అమ రావతి ప్రాంతాన్ని ఒక సామాజికవర్గానికి అంటగట్టి..కక్ష పెంచుకున్నారు. రాజధాని ప్రాంత రైతులపై అనేక అవమానాలు, కేసులు పెట్టి వేధించారు.

**రైతుల కళ్లలో ఆనందం**

సీఆర్డీఏ భవన ప్రారంభత్సోవానికి రైతులు తండోపతండాలుగా వచ్చారు. కుటుంబసభ్యులతో కలిసి సీఆర్డీఏ భవనంలోకి వెళ్లి సెల్ఫీలు తీసుకున్నారు. “అమెరికాలో ఉన్నామా ఇండియాలో ఉన్నామా..భూతల స్వర్గం లాగా ఉంది” అని రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. “బాగా చదువుకుని ఇలాంటి చోట ఉద్యోగం తెచ్చుకుంటా” అని అమ్మతో వెళ్లిన ఓ చిన్నారి అంది.

**కూటమి ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి**

రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక చుక్కలా నిలిచే అమరావతి పునర్నిర్మా ణానికి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రధాని నరేంద్ర మోదీ రూ.58 వేల కోట్లతో 78 ప్రాజె క్టులకు శంకుస్థాపన చేశారు. రోజుకి సుమారు 12 వేల మందికి పైగా కార్మికులు 2500 యంత్రాలతో నిరంతరం శ్రమిస్తున్నారు. కేంద్రం సహకారంతో రూ.2,245 కోట్లతో 57 కి.మీ అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్ ఏర్పాటు కానుంది. రూ.250 కోట్లతో అమరావతిలో అతిపెద్ద క్యాంపస్‌లు ఎక్స్ఎల్ఆర్ఐ ఏర్పాటు చేయ బోతోంది. జాతీయ న్యాయ విశ్వవిద్యా లయం ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు కు శ్రీకారం చుట్టారు. నమూనాలు సైతం సిద్ధం చేశారు. రాజధా ని అమరావతిలో రోడ్లు, డ్రైనేజీ, నీటీ సరఫరా మురుగునీటి పారుదల పనులకు రూ.713 కోట్ల విడుదల చేశారు. రూ.212 కోట్లతో రాజ్ భవన్ ఏర్పాటకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిం ది. అమరావతిలో ఒకేసారి 12 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ కార్యల యాలు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రూ.150 కోట్లతో అంతర్జా తీయ ప్రమాణాలతో గ్రంథాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుంది. తుళ్లూరు సమీపంలో 58 అడుగుల పొట్టి శ్రీరాముల విగ్రహంతో పాటు స్మృతివనం నిర్మాణానికి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు.

**భ్రమరావతి కాదు జగన్..అమరావతే..**

2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం అమరావతి పనులు మొదలు పెట్టగా ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి ప్రాజెక్టును గాలికి వదిలింది. భూములు ఇచ్చిన రైతులను అనేక అవమానాలకు గురి చేశారు. కేసులు పెట్టి.. ఖాకీలతో మహిళలను తన్నించారు. 2014లో రాజధాని అమ రావతికి అసెంబ్లీ సాక్షిగా అనుకూలమన్న జగన్‌రెడ్డి.. అధికా రంలోకి వచ్చిన వెంటనే నాలుక మడత పెట్టారు. అమరావతిలో భూ కుంభకోణం జరిగిందని అసత్య ప్రచారాలు చేశారు.మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాటాడారు. ప్రాంతీయ, కుల రాజకీయాలను రెచ్చగొట్టి వచ్చిన మంటల్లో చలికాగాలని చూశారు. ప్రయత్నం విఫలమైంది.. అమరావతి రైతుల కన్నీటికి ఆ అగ్ని ఆహుతైంది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది. 2047 స్వర్ణాంధ్ర దిశగా అమరావతి పరుగులు పెడుతుంది.

**- ఎన్.నీలం నాయుడు, అనలిస్ట్**

### చిత్తడి నేలల గుర్తింపు, పరిరక్షణతో

# పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

- ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం
- సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్
- వీరాపురం, పుణ్యక్షేత్రంలో పక్షుల సంరక్షణ కేంద్రాలు
- కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు
- ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి (చైతన్యరథం): భావితరాల భవిష్యత్తుకు చిత్తడి నేలల సంరక్షణ ఎంతో కీలకం.. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.

సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23,450 ఎకరాల్లో చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం వరకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.



పోరాటయాత్రలో పరిశీలించాను

చిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను.

పర్యవేక్షణ లేక పెద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని అప్పట్లోనే అనుకున్నాం. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం.

ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటామని పవన్ తెలిపారు.

రాష్ట్రంలోనే అతిపెద్ది చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలని పవన్ సూచించారు.

ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

---

**తిరుమలలో వైసీపీ దోపిడీ..**

# కూటమి ప్రభుత్వం ప్రక్షాళన

తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయం హిందువులకు అత్యం త పవిత్రమైన క్షేత్రం. ఈ పుణ్యభూమిని కలియుగ ప్రత్యక్ష దైవం గా కొలిచే భక్తులు శ్రీనివాసుడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటారు. శతాబ్దాలుగా రాజులు, బ్రిటిష్ ప్రభుత్వం, మహంతులు ఈ క్షేత్రం పవిత్రతను కాపాడారు. వైఖానస ఆగమ సాంప్రదాయం ప్రకారం పూజా కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయి. జీవితంలో ఒక్క సారైనా తిరుమలకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకోవాలని ప్రతి హిందువు ఆకాంక్షిస్తాడు. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ పవిత్ర క్షేత్రాన్ని రాజకీయ కేంద్రంగా, దోపిడీకి ఏటీఎంగా మార్చింది. అవినీతి, అక్రమాలకు పాల్పడి ఆలయ పవిత్రతను దెబ్బతీసింది. ఐదేళ్లూ రాష్ట్రాన్ని దోచుకున్నది చాలక తిరుమలను కూడా దోచు కుని తిరుమల ప్రతిష్టతను దెబ్బతీశారు.

**అక్రమ నియామకాలు, అవినీతి**

సామాజిక న్యాయమంటూ ఒకే సామాజిక వర్గానికి పాలక మండలిలో ఎక్కువ శాతం జగన్‌రెడ్డి కట్టబెట్టాడు. ఎటువంటి అర్హత లేని ధర్మారెడ్డిని (non-IAS) ఒకసారి టీటీడీ జేఈఓ గా నియమించి తర్వాత ఏకంగా ఈఓగా నియమించి తమ దోపిడీకి అడ్డు లేకుండా చేశారు. లేని పింక్ డైమండ్‌ను దొంగి లించారంటూ ఆరోపణలు చేసి టీటీడీ ప్రతిష్టకే మచ్చ తెచ్చేలా వ్యవహరించారు. సనాతన ధర్మానికి ఆయువుపట్టుగా నిలిచిన టీటీడీని ఏటీఎంగా మార్చి వైసీపీ నేతలు అనేక అక్రమాలకు పాల్పడ్డారు. తిరుపతి కొండ మీద ఉన్నది దేవుడు కాదు.. నల్లరాయి అని చెప్పిన నాస్తికుడైన భూమన కరుణాకర్‌రెడ్డిని టీటీడీ చైర్మన్‌గా నియమించి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అస్తవ్యస్తం చేశాడు. ఏడుకొండలను మూడు కొండలకే పరిమితం చేసే కుట్ర, భక్తులకు స్వామివారిని దూరం చేసే ప్రయత్నాలు జరిగింది జగన్ హయాంలోనే.

**ఆలయ సంప్రదాయాల ఉల్లంఘన**

సతీసమేతంగా ఐదేళ్లలో ఒకసారి కూడా బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించని ఏకైక వ్యక్తి జగన్‌రెడ్డి. కోట్లాది భక్తులు గౌరవంతో సేవించే శ్రీవారి ప్రసాదాన్ని పక్కన పెట్టడం, అక్షింతలను దులిపేసుకోవడం.. జగన్‌రెడ్డికి స్వామివారి పై భక్తి లేదన్నది స్పష్టమైంది.

**శ్రీవారి సొమ్ము దోపిడీ**

వైసీపీ పాలన హయాంలో టీటీడీలో మహ పాపానికి పాల్పడిం ది జగన్ ముఠా. ఏకంగా శ్రీవారి పరకామణి నుంచి వందల కోట్లు దోచేసినా కనీసం కేసు లేదు. టీటీడీలో అన్యమతస్థుల ఉద్యోగుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, కొండపై అన్యమత గుర్తులు, అధికారిక వెబ్‌సైట్‌లో అన్యమత బోధనలు, భక్తుడికి అశ్లీల వెబ్‌సైట్ లింక్ పంపడం, దర్శనం, వసతి, అద్దె, టోల్, ప్రసాదాల ధరలు పెంచడం, గదుల్లో వైసీపీ పార్టీ ప్రచార స్టిక్కర్లు అంటించడం ఇలా ఒకటేంటి చేయకూడనన్ని పాపాలను గత పాలకులు చేశారు. టీటీడీ ఆస్తులను రాజకీయ అవసరాలకు గత ఎన్నికల్లో ఉపయోగించుకున్నారు. ఎన్నికల ప్రచారాల్లో కరపత్రంలా లక్షల లడ్డూలను వైసీపీ నాయకులు పంచారు. టీటీడీ నిధులను దారి మళ్లించి తిరుపతి నగర పాలక సంస్థ పేరిట కోట్ల రూపాయలు దోచుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు కలిసి వీఐపీ బ్రేక్, సేవా టిక్కెట్లు అమ్ముకు న్నారు..సేవా టిక్కెట్లు, దర్శన టిక్కెట్లు, ప్రసాదాలు అన్నింటిలోనూ బ్లాక్ మార్కెట్ నడిపి కోట్లు దండుకున్నారు. వెంకన్న కిచ్చే తలనీలాలను సైతం వైసీపీ దోపిడీకి అతీతం కాలేదనే చెప్పాలి. రూ.2 కోట్ల విలువైన తలనీలాలను అక్రమంగా చైనాకు తరలి స్తుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకున్న ఘటన వైసీపీ దౌర్భాగ్య పాలనకు నిదర్శనం. టీటీడీ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిధులు రూ.5 వేల కోట్లు దారి మళ్లించడానికి ప్రయత్నిస్తే హైకోర్టు బ్రేక్ వేసింది. నిబంధనలు తుంగలోతొక్కి శారద పీఠానికి అడ్డగోలుగా భూ కేటాయింపులు ఇచ్చారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు.

**హిందూ ఆలయాలపై దాడులు**

చరిత్రలో మహమ్మదీయుల దాడుల్లో హిందూ ఆలయాలు ధ్వంసమయ్యాయి. అటువంటి ఘటనలు జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో పునరావృతమవటం చూశాం. వైసీపీ పాలనలో హిందూ ఆలయాలపై 380 దాడులు జరిగాయి. రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం శిరస్సు ఖండించడం, అంతర్వేదిలో రథం దగ్ధం చేయ డం వంటి దుశ్చర్యలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. జగన్ విమర్శలపై అరెస్టులు చేసినంత వేగంతో ఆలయ దాడులపై చర్య లు తీసుకోలేదు. హిందూ ఆచారాలు, సంప్రదాయాలను నాశనం చేసే విధంగా రాష్ట్రాన్ని భయానక స్థితికి తీసుకెళ్లారు. ఒకటి కాదు, రెండు కాదు.. వందలాది దాడులు హిందూ దేవాలయాల పై జగన్ పాలనలో జరిగాయి. దోషులను శిక్షించకుండా.. ..ఘటనలు ఖండించకుండా హిందూ వ్యతిరేక విధానాలు కొనసా గించాడు.

**కూటమి ప్రభుత్వంలో ఆలయాల పరిరక్షణ**

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి వెంకటే శ్వరస్వామి ఆలయం పవిత్రతను కాపాడటం కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం. ఆలయాల్లో ప్రసాదం, అన్నదానం నాణ్యత ను కాపాడటానికి కఠిన చర్యలు తీసుకుంటోంది. అన్యమతస్థుల ఉద్యోగ నియామకాలపై చర్యలు చేపట్టి ఆలయ పవిత్రతను నిర్వహిస్తోంది.

**ఆలయ అభివృద్ధికి కమిటీ ఏర్పాటు**

ఆలయాలు పర్యాటక, అటవీ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నందు న, వీటి అభివృద్ధికి దేవాదాయ, అటవీ, పర్యాటక శాఖల మంత్రు లతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వంలో జరిగిన రథాల దహనం, ఆలయాల ధ్వంసం వంటి ఘటనలపై విచారణ జరిపి, నిందితులపై కఠిన శిక్షలు విధించేందుకు చర్యలు ప్రారంభించింది.

**పాలకవర్గ నియామకాలు**

1,110 ఆలయాలకు కొత్త పాలకవర్గాలను నియమించి ప్రతి పాలకవర్గంలో ఇద్దరు అదనపు సభ్యులను చేర్చే ప్రణాళికలు రూపొందించింది. పాలకవర్గాల్లో నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తూ కొత్తగా ఒక బ్రాహ్మణ సభ్యుడిని చేర్చే చర్యలు చేపట్టింది. బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీల ను బలోపేతం చేయడానికి కొత్త పాలకవర్గాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

**ఆర్థిక సాయం, సంక్షేమం**

నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3,000 భృతి అందిస్తోంది. వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజున దేవాదాయ శాఖ అధికారిక కార్యక్రమం నిర్వహిస్తోంది. రూ.50,000 లోపు వార్షిక ఆదాయం ఉన్న ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాల కోసం రూ.5,000 నుంచి రూ.10,000 సాయం, రూ.50,000 పైబడి ఆదాయం ఉన్న ఆలయాలకు రూ.10,000 నుంచి రూ.15,000 సాయం అందజేస్తోంది. అర్చకులకు రూ.15,000 కనీస వేతనం, నాయీ బ్రాహ్మణు లకు రూ.25,000 కనీస వేతనం అందిస్తోంది.

**ఆలయ సమస్యల పరిష్కారం**

తిరుపతి, ఒంటిమిట్ట ఆలయాల్లో వెయ్యి కాల మండప పునరుద్ధరణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది. గత ప్రభు త్వంలో ఆలయాలు, పూజారులపై జరిగిన దాడులపై విచారణ కు ప్రత్యేక కమిషన్ నియమించింది. పురోహితులు, వంట బ్రాహ్మణులను కుల వృత్తిగా గుర్తించేందుకు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా చర్యలు తీసుకుంది. సింహాచలం పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసింది. ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పరిపూర్ణంగా నెలకొల్పేందుకు, ధార్మిక సంప్ర దాయాలను సంరక్షించేందుకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది.

- స్వరూప, అనలిస్ట్

# కాకినాడ సెజ్ భూములు రైతులకే..



- రిజిస్ట్రేషన్ రుసుం, స్టాంప్ డ్యూటీ మినహాయింపు
- ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించిన పవన్‌కళ్యాణ్
- సుమారు 1,551 మంది రైతులకు ప్రయోజనం

అమరావతి(చైతన్యరథం): కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా చొరవ తీసు కుని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండ లాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరగనుంది. కాకినాడ సెజ్ రైతుల సమస్యలను ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి పవన్‌కళ్యాణ్ ప్రత్యేకంగా తీసుకువెళ్లారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ కాకినాడ సెజ్ రైతులకు ఊరట కలిగించిన కూటమి ప్రభుత్వం. కాకినాడ సెజ్‌కు భూములు ఇచ్చిన భూముల్లో 2,180 ఎకరాలను తిరిగి రైతులకు ఇచ్చివే యాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కాకినాడ సెజ్‌లో అవార్డు భూములను తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలి చ్చారు.

ఈ రిజిస్ట్రేషన్‌లకు రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీలు వసూలు చేయకూడదని ఆదేశాలలో పేర్కొన్నారు. ఉప్పాడ కొత్తపల్లి, తొండంగి మండలాల పరిధిలో ఈ భూములు ఉన్నాయి. గత ప్రభుత్వంలో కాకినాడ సెజ్ భూములపై జీవో నెం.12 విడుదల అయినా క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు మేలు జరగలేదు. వారి పేరున రిజిస్ట్రేషన్లు జరగలేదు. దీంతో పిల్లలకు పెళ్లిళ్లు, చదువుల నిమిత్తం భూములు ఉపయోగప డటం లేదని రైతులు పవన్‌కళ్యాణకు గతంలో నివేదించారు. దీనిపై పూర్తి వివరాలు పరిశీలించి రైతులకు మేలు జరిగేలా చూస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు. ఈ సమస్యను ఇటీవల శాసన మండలిలో సమావేశాల్లో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్ర సాద్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతులు పడుతున్న ఇబ్బందులను సభలో ప్రస్తావించారు.

భూములు రైతుల పేరిట రిజిస్ట్రేషన్ కాకపోవడంతో రైతు భరోసా వంటి పథకాల లబ్ధి అందడం లేదని, బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికీ వీలు లేకుండా పోయిందని రైతుల వ్యథను సభ ముందుంచారు. దీంతో ఈ సమస్య మరోసారి చర్చనీయాంశమైంది. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వం కాకినాడ సెజ్ రైతులకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతుల భూములు రైతులకు తిరిగి రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశాలు విడుదలయ్యాయి. దీంతో చంద్రబాబు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు పవన్‌కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

---



## ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా

# తిరుపతి, విశాఖలను గుర్తించండి

- పర్యాటకంలో అగ్రస్థానానికి సహకరించండి
- జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు కట్టుబడి ఉన్నాం
- కేంద్ర పర్యాటక మంత్రికి కందుల దుర్గేష్ విజ్ఞప్తి

ఉదయ్‌పూర్ (చైతన్యరథం): దేశ పర్యాటక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరింత కేంద్ర సహకారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం ఏపీలోని తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ మారియట్ హోటల్లో మంగ ళవారం నుంచి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో రెండురోజుల సదస్సులు ప్రారం భమయ్యాయి. ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడిచిన 15 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకా భివృద్ధికి తీసుకున్న చర్యలను మంత్రి వివరించారు. జాతీయ మిషన్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖపట్నం, తిరుపతి లను ప్రధాన గమ్యస్థానాలుగా ప్రతిపాదిస్తున్నామని, ఈ ప్రాంతాలు తమ రాష్ట్ర వైవిధ్యాన్ని, సంసిద్ధతను, అంతర్జాతీయ ప్రమాణా లను ప్రతిబింబింపజేస్తాయని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ 2025-26 పేర సముద్రతీర, మెరైన్ గమ్యస్థానంగా విశాఖ, అధ్యాత్మిక, సాంస్కృతిక గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని ప్రకటించారు. భారత దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్య స్థానాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన జాతీయ మిషన్‌పై చర్చించడానికి ఏర్పాటు చేసిన ఈ చారిత్రాత్మక సమావేశంలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వంగా భావిస్తున్నా నన్నారు. ఏపీలో నూతన పర్యాటక విధానాన్ని వివరించారు. గడిచిన 15 నెలల్లో దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో పాటు తాజ్, ఐటీసీ, ఒబెరాయ్, హిల్టన్, లెమన్ ట్రీ వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్లతో కూడిన 21 హోటల్, రిసార్ట్ ప్రాజెక్టులను ఏపీకి వచ్చేలా ఆకర్షించామన్నారు. సీఎం చంద్రబా బు నేతృత్వంలో ఏపీకి ప్రత్యేకమైన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్‌నర్ షిప్) నమూనా ద్వారా పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధిని ఏకీకృతం చేస్తున్నామని తెలిపారు. తద్వారా స్థానిక సంఘాలు, వ్యాపారవేత్తలు, అంతర్జాతీయ భాగస్వాములను ఒకే వేదికపై తీసుకువచ్చి కలిసి పని చేస్తున్నామని తెలిపారు. 2029 నాటికి పర్యాటక రంగం రాష్ట్ర జీవీఏలో వాటాను 4.6% నుండి 8%కు పెంచడం, 5 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించడం, 50,000 హోటళ్లను ఏర్పాటు చేసే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. అంతేగాక తిరుమల పవిత్ర కొండలను మొదలుకుని విశాఖపట్నం సముద్రతీరాల వరకు, పచ్చని అరకు లోయ నుంచి గోదావరి బ్యాక్ వాటర్స్, అమరావతి బౌద్ధ వారసత్వ క్షేత్రాల వరకు పర్యాట కులకు ఆధ్యాత్మిక, తీరప్రాంత, పర్యావరణ, ఆరోగ్య, సాంస్కృతిక, సాహస పర్యాటక అనుభవాలు అందిస్తున్నామన్నారు.

### విశాఖకు నూతన పర్యాటక శోభ

విశాఖపట్నాన్ని భారతదేశపు తొలి ఓషనేరియం, మెరైన్ ఎక్స్‌పీరియన్స్ పార్క్‌గా తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వం సంకల్పించి నట్లు వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, క్రూయిజ్ టెర్మినల్, భీమిలి-రుషికొండ పర్యాటక కారిడార్‌ను ఒక శక్తివంతమైన తీరప్రాంత హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశా లను కాన్ఫరెన్స్‌లో వివరించారు.

### అధ్యాత్మిక విద్య, వెల్‌నెస్, సాంస్కృతిక కేంద్రంగా తిరుపతి

తిరుపతిలో పవిత్ర కొండల అధ్యాత్మికతను విస్తరించే దిశగా Spiritual Civilization Museum & Mytholo gical Experience Parkను స్థాపించాలని యోచిస్తున్నా మని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారతీయ నాగరికత కథను డిజిటల్ డోమ్స్, లైవ్ క్రాఫ్ట్ పెవిలియన్లు, "వాక్ ఆఫ్ ఫెయిత్" ప్రోమెనేడ్ ద్వారా తిరుమల పవిత్రతను కాపాడుతూనే అధ్యాత్మిక విద్య, వెల్‌నెస్, సంస్కృతికి కేంద్రంగా నిలుపుతామన్నారు. భారత దేశ వైవిధ్యాన్ని, ప్రపంచస్థాయి పర్యాటక అనుభవాలను అందిం చేవి ఈ రెండు ప్రాజెక్టులు. తీరప్రాంతం, ఆధ్యాత్మికం కలగవల సిన ఈ రెండు ప్రాజెక్టులు భారతదేశ వైవిధ్యాన్ని, ప్రపంచస్థాయి పర్యాటక అనుభవాలను సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని తెలుపుతాయని వివరించారు. ఈ రెండు గమ్యస్థానాల చుట్టూ హోటళ్లు, రిసార్ట్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, ఎంఐసీఈ మౌలిక సదు పాయాలను విస్తరించడానికి ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహి స్తున్నామని పేర్కొన్నారు. విశాఖలో కన్వెన్షన్ సెంటర్లు, వాటర్ ఫ్రంట్ రిసార్ట్‌లు, క్రూయిజ్ టెర్మినల్స్, సాహస అనుభవాలను సమన్వయం చేస్తూ విశాఖ నగరాన్ని వ్యాపార, విహారయాత్రలకు కేంద్రంగా నిలుపుతామన్నారు. తిరుపతిలో ఆధ్యాత్మికతను కొనసా గిస్తూ ప్రపంచ స్థాయి వెడ్డింగ్, వెల్‌నెస్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు చేసి భారతదేశపు అగ్రగ్రామి గమ్యస్థానంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. ఏపీని 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఒకటిగా నిలుపుతామని తెలిపారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ఏపీ పర్యాటక రంగం అద్భుత పురోగతి సాధిస్తుందని వెల్లడించారు. జాతీయ మిషన్ రూపకల్పనలో భాగంగా తాము ఏపీ పర్యాటక గమ్యస్థాన అభివృద్ధిపై దృష్టి పెడతామని టూరిజం ఎండీ ఆమ్ర పాలి కాట తెలిపారు. చివరి మైలురాయి వరకు కనెక్టివిటీ, సౌక ర్యాలు, సూచికలు, పారిశుధ్యం, ఎలక్ట్రిక్ వాహన రవాణా, డిజిట ల్ విజిటర్ సిస్టమ్స్‌ను మెరుగుపరుస్తుందని తాము భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన ల్యాండ్ పార్సెల్స్, పెట్టుబడి ప్రతిపాద నలు, శిక్షణ పొందిన మానవ వనరులు, శక్తివంతమైన పాలనా వ్యవస్థతో ఏపీ సిద్ధంగా ఉందని తెలిపారు.

---

# రైతులందరికీ సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు

**- అధికారులకు మంత్రి డోలా ఆదేశం**

తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): రైతులందరికి సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు సబ్సిడీపై అవసరమైన విత్తనాలు ఎరువులు సకాలంలో అందించాలన్నారు. శనగలు, మినుములతో పాటు రైతులకు అవసరమైన విత్తనాలు అందించాలి.. రైతులకు సరిపడా ఎరువులు అందజేయాలన్నారు. రైతులకు సబ్సిడీపై యంత్రాలు, యంత్ర పరికరాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని మంత్రి డా. స్వామి సూచించారు.

---

# దేశ టెక్ రంగంలో చారిత్రాత్మక మైలురాయి

**- గూగుల్ ఒప్పందంపై డిప్యూటీ సీఎం పవన్**

అమరావతి (చైతన్యరథం): విశాఖలో 15 బిలియన్ డాలర్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఒప్పందం వికసిత భారత్ దిశగా చరిత్రాత్మక ముందడుగు అని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. భవిష్యత్తు నగరం విశాఖపట్నం నుంచి 'వికసిత భారత్ వైపు ఏపీ ప్రయాణం మొదలు పెట్టిందని తెలిపారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ తో పాటు భారతదేశపు తొలి ఏఐ సిటీ ఏర్పాటు నిర్ణయం దేశ టెక్ రంగంలో చరిత్రాత్మక మైలురాయి అని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, పారిశ్రామిక వేత్తలు, మహిళలు, విద్యార్థులు ఇలా ప్రతి వర్గానికీ కృత్రిమమేధ శక్తి అందుబాటులోకి రానుందని చెప్పారు. ఈ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునాది వేశారని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు దశాబ్దాల దూరదృష్టి, సమర్థ నాయకత్వమే ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురాగలిగిందని చెప్పారు. సమష్టిగా నూతన భవిష్యత్తును నిర్మించడం మనందరి బాధ్యత అన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే వసతి గృహాలపై ఆరోపణలు

**●కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



విశాఖపట్నం (చైతన్యరథం): వసతి గృహాల నిర్వహణపై కావాలనే ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేస్తున్నాయని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మంగళవారం విశాఖ కేజీహెచ్లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పచ్చకామెర్ల బారిన పడిన 65 మంది పిల్లలను కేజీహెచ్లో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆరుగురు పిల్లలు చికిత్స పొందుతున్నారని మిగిలిన వారిని సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రస్తుతం ఉన్న వసతులను పరిశీలించి మరింత మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 787 వసతి గృహాలు ఉన్నాయని, వాటర్ ప్లాంట్స్, మరుగుదొడ్ల నిర్వాహణ కోసం ప్రభుత్వం రూ.90 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు.

# జీవీఎంసీ వార్డుల్లో రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాలు

## : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



భీమిలి (చైతన్యరథం): విశాఖ జీవీఎంసీ 3వ వార్డులో రూ.81 లక్షలతో ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని జీవీఎంసీ వార్డుల్లో రూ. 100 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. భీమిలిలోని ప్రధాన రోడ్ల విస్తరణ పనులను తొందర్లోనే ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వార్డుల్లో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద 10 ఔట్ బోట్ మోటార్లను లబ్దిదారులకు ఎమ్మెల్యే శ్రీనివాసరావు అందజేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మత్స్యకారులకు అండగా ఉంటూ వారి రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# గూగుల్ అడుగుతో విశాఖలో టెక్ విప్లవం : ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): ఇప్పటివరకు సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారన్న మరోసారి ఋజువు అయిందన్నారు. ఆయన దూరదృష్టితో తీసుకునే నిర్ణయాలు అద్భుత ఫలితాలను ఇస్తాయి అనడానికి నిలువెత్తు నిదర్శనమే నేటి సైబరాబాద్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చంద్రబాబు గతంలో హైదరాబాద్ లో చేసిన ప్రయత్నమే ఇప్పుడు వైజాగ్ తో చేస్తున్నారన్నారు. విశాఖ నగరాన్ని టెక్ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు సిద్దమయ్యారని, ఇందులో భాగంగానే అంతర్జాతీయ టెక్ దిగ్గజం గూగుల్‌తో వైజాగ్ లో పెట్టుబడులు పెట్టిస్తూ బీచ్ సిటీని కాస్త ఏఐ సిటీగా తీర్చిదిద్దేందుకు వ్యూహాలను అమలుచేస్తున్నారన్నారు. గూగుల్ రాకతో మరెన్నో ఐటీ, టెక్, ఏఐ కంపెనీలు కూడా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కట్టనున్నాయన్నారు. గూగుల్ లాంటి కంపెనీ రావడం అంటే మన పిల్లలకు ప్రపంచస్థాయి అవకాశాలు వస్తున్నట్టేనన్నారు. పెట్టుబడిదారులను అడ్డుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్దిని అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు. నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో నేడు ఏఐ, డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారన్నారు.

# మహిళలపై బొల్లా అనుచిత వ్యాఖ్యలు.. తెలుగు మహిళల నిరసన

**●మహిళాలోకం కన్నీరు పెట్టేలా చేసిన బొల్లా బహిరంగ క్షమాపణకు డిమాండ్**



వినుకొండ (చైతన్యరథం): ఆడవాళ్లంతా తాగుబోతులు అంటూ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బీజేపీ మహిళా మోర్చా నాయకులు, మహిళా సంఘాలు కన్నెర్రజేశారు. ఈ మేరకు బొల్లా బ్రహ్మనాయుడుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వినుకొండ స్తూపం సెంటర్ లో మానవహారంగా ఏర్పడి తెలుగు మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. బొల్లా బ్రహ్మనాయుడు ఫ్లెక్సీకి చెప్పుల దండ వేశారు. అనంతరం స్తూపం సెంటర్ నుంచి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. బొల్లా బ్రహ్మనాయుడుకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి పెద్దఎత్తున నినదించారు. మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ కు తెలుగు మహిళలు, మహిళా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. అవమానకరంగా మాట్లాడి మహిళా లోకం కన్నీరు పెట్టేలా చేసిన బొల్లా బహిరంగ క్షమాపణ చెప్పాలని, అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### జోగి రమేష్ జన్మలో శాసనసభలో అడుగుపెట్టలేడు : బోడె ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): జోగి రమేష్ జన్మలో మళ్లీ శాసనసభలో అడుగుపెట్టలేరని, అతని అరెస్టుకు రోజులు దగ్గరపడ్డాయని పెనమలూరు టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ధ్వజమెత్తారు. విభజన రాజకీయాలు చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని ఆక్షేపించారు. అబద్ధాలను నిజాలని నమ్మించే ప్రయత్నం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జే బ్రాండ్లు తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని, ప్రభుత్వమే కల్తీ మద్యం విక్రయించి ప్రజలను దోచుకుందని విమర్శించారు.

# ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా శస్త్ర చికిత్సలు చేయడం అభినందనీయం

**●విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సేవలు భేష్: ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అందిస్తున్న సేవలు బాగున్నాయని, మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఆసుపత్రి అభివృద్ధి సంఘం చైర్మన్ జి. లక్ష్మీశ అన్నారు. మంగళవారం జి జి హెచ్‌లో జరిగిన 42వ ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... సాధారణ పౌరులకు మెరుగైన సేవలందించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేద, నిరక్షరాస్య రోగులతో గౌరవంగా మెలగాలన్నారు. మానవసేవే మాధవ సేవ అని గుర్తించాలన్నారు. పారిశుధ్యం, మంచినీటి సదుపాయాలు మెరుగవ్వాలన్నారు. సైన్ బోర్డులను, డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. అందుతున్న సేవలు, సదుపాయాలపై ప్రజలు అభిప్రాయం (ఫీడ్ బ్యాక్) తెలపడానికి క్యూఆర్ కోడ్ లను ఉపయోగించాలని ఆదేశించారు. సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేసిన ఈ ఎన్‌టి విభాగం హెచ్ఓడి డాక్టర్ కే.రవి, ప్లాస్టిక్ సర్జరీ హెచ్ఓడి డాక్టర్ మోహన్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... ప్రైవేటు ఆసుపత్రులు చేయలేని శస్త్ర చికిత్సలను విజయవాడ జిజిహెచ్ వైద్యులు చేయడం అభినందనీయమన్నారు. ఆధునిక పరికరాలను, టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. పేదవాడి కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి సంఘం కో చైర్మన్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... ఆసుపత్రి సేవల విషయంలో పురోగతి కనిపిస్తోందని చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా రోగులకు ఖరీదైన శస్త్ర చికిత్సలు చేయడం గొప్ప విషయం అన్నారు. అంబులెన్స్‌ల నిర్వహణపై ఫిర్యాదులు అందుతున్నాయని వీటిపై దృష్టి సారించాలని చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి సంఘం మరో కో చైర్మన్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... నూతన భవనం సిద్ధం కాగానే మరింత మెరుగైన సేవలు అందించవచ్చుని చెప్పారు. డాక్టర్లు కోరిన పరికరాలను సమకూరుస్తామన్నారు.

# భక్తుల మనోభావాలకు తగ్గట్టు పాలక మండలి వ్యవహరించాలి

**●సత్యనారాయణస్వామి ఆలయం నూతన కమిటీకి అభినందనలు : ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా పాలక మండలి వ్యవహరించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. దేవాదాయ శాఖ ఆధీనంలోని స్థానిక ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి నూతనంగా నియమించబడిన పాలక మండలి సభ్యులు తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా నియచబడిన సభ్యులు మళ్ల వెంకటరాజు, నక్కెళ్ల హరి ప్రసాద్, కోల రామచంద్రరావు, పెండ్యాల ఉమామహేష్, శీలం సత్యనారాయణ, కొప్పల రామేశ్వరి, తంగెళ్ళ పద్మావతి, కల్లూరి సూర్యనాగ వెంకట అన్నపూర్ణ, అరవ సువర్చల, వంజరపు శంకర్, ఉప్పులూరి సూర్య కుమారిలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు వారికి ఇబ్బంది లేకుండా కావాల్సిన సౌకర్యాలు కల్పించి, భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా పాలక సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు

ఆముదాలవలస (చైతన్యరథం): గిరిజన ప్రాంతాల్లో మోడ్రన్ టెక్నాలజీతో కూడిన ఆధునీకరణే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. ఆది కర్మ యోగి అభియాన్ ఫేజ్-1 పథకం అమలులో భాగంగా బూర్జ మరియు సరుబుజ్జిలి మండలాల అధికారులతో పాటు ట్రైబల్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పథకం పురోగతిపై సమగ్రంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి, విద్యా, వైద్యం మెరుగైన రవాణ సౌకర్యం ఉద్యోగావకాశాల పెంపు, మరియు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పథకం అమలులో పారదర్శకత, సమయపాలన ముఖ్యమని సూచించారు.

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఓ మైలురాయి

**●సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల కృషి అభినందనీయం**

**●ముఖ్యమంత్రిని కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని, ఈ సెంటర్ కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందం హర్షణీయమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నానికి తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ల కృషి ప్రశంసనీయమన్నారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మన్నవ మోహనకృష్ణ కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలని తీసుకువచ్చి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశారని.. ఇప్పుడు విశాఖకు గూగుల్‌ని తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చుతున్నారని తెలిపారు. పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం, సమర్థవంతమైన నాయకత్వం ఉండటంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతూ వివిధ కంపెనీల ప్రతినిధులతో గంటల కొద్దీ చర్చలు జరిపి ఏపీకి పరిశ్రమలను తీసుకొస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ ఉండబోతుందని, విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం అవుతాయని మోహనకృష్ణ విశ్వాసం వ్యక్తం చేశారు.

# మహిళ సాధికారతకు మరో ముందడుగు

**●గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా "మహిళా గ్రీవెన్స్ డే" ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా "మహిళా గ్రీవెన్స్ డే" నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రజల కోసం గ్రీవెన్స్ డే నిర్వహిస్తుండగా, నేను నా నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని ప్రారంభించాను. ఎందుకంటే చాలా మంది మహిళలు తమ సమస్యలను అధికారుల ముందు చెప్పలేకపోతున్నారు. ఈ వేదిక ద్వారా వారు స్వేచ్ఛగా మాట్లాడి, వెంటనే పరిష్కారం పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రతి వారం సంబంధిత శాఖాధికారులను ఆహ్వానించి, ఫాస్ట్ ట్రాక్ పరిష్కార విధానంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. "ఇది కేవలం వినే కార్యక్రమం కాదు – సమస్య పరిష్కారం జరిగే వరకు మహిళలతో పాటు నిలిచే వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. నియోజకవర్గ ప్రజల కోసం త్వరలో ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకొని వచ్చి, ఇంటి నుండే ప్రజా సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి

# రాష్ట్రానికి గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

**● ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ వెల్లడి**



గుంటూరు (చైతన్యరథం): గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామం అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. పారిశ్రామికంగా, ఆర్థికంగా దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అతి తక్కువ సమయంలోనే ఆయారవుతుందన్నారు. మంగళవారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఏపీఐడిసి ఛైర్మన్ ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. యంగెస్ట్ స్టేట్‌గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హైయెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్టేట్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చేస్తున్న కృషి, రాష్ట్రానికి వస్తున్న కంపెనీలే నిదర్శనం అన్నారు.ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయి. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ. 1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం అని అన్నారు.

# టిడ్కో గృహసముదాయం వద్ద వాటర్ ప్లాంట్లు ప్రారంభం

**●మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన స్థానిక నాయకులు**




మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో దివీస్ లాబొరేటరీస్ సహకారంతో మంగళగిరి పట్టణం టిడ్కో గృహసముదాయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రెండవ రక్షిత మంచినీటి ప్లాంట్లను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు మంగళవారం ప్రారంభించారు. రక్షిత మంచినీటి ప్లాంట్‌లను ఏర్పాటు చేసిన దివీస్ లాబొరేటరీస్ వారిని, అందుకు కృషి చేసిన మంత్రి లోకేష్‌కు టిడ్కో నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 30కి పైగా మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క ప్లాంట్ రూ.16 లక్షల రూపాయల వ్యయంతో అత్యధునాతన మంచినీటి ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజుకు 20 గంటల పాటు ప్లాంట్ పనిచేస్తుందని, గంటకు వేయి లీటర్ల నీటిని ప్యూర్‌పై చేస్తుందన్నారు. ఈ సందర్భంగా దివీస్ లాబొరేటరీస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జలధార పేరుతో నియోజకవర్గంలో పలు చోట్ల రక్షిత మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న మంత్రి నారా లోకేష్ తక్షణమే పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.

# కల్తీమద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్ : ప్రత్తిపాటి పుల్లారావు

**●కల్తీ, విషపూరిత మద్యంతో పేదల ప్రాణాలు తీసి, ఖజానా నింపుకున్న నీతిమాలిన చరిత్ర జగన్ ది**

చిలకలూరిపేట (చైతన్యరథం): "పాపాలు, నేరాలు చేయడం పక్కవారిపై నిందలేయడం జగన్ కు జన్మతహా వచ్చిన నైపుణ్యం. అధికారంలో ఉన్నంతకాలం విషపూరిత మద్యాన్ని రాష్ట్రంలో విచ్చలవిడిగా అమ్మించిన జగన్.. డబ్బు పిచ్చితో చివరకు పేదల ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడలేదు. హానికారక మద్యంతో 30వేల మందిని బలితీసుకున్న కసాయి జగన్. కల్తీమద్యం.. నాటుసారా అమ్మి అమాయకుల్ని చంపేసినవారిని తనపార్టీలో కొనసాగించడమేగాక, వారికి మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించిన నీతిమాలిన చరిత్ర జగన్ దే. వైసీపీ హాయాంలో మల్లాది విష్ణు బార్‌లో కల్తీమద్యానికి 6 గురు చనిపోయారు. సదరు నాయకుడిని జగన్ పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు కల్తీమద్యంతో కావలిలో 5 గురిని బలితీసుకున్నా వందలమందిని అనారోగ్యానికి గురిచేసినా జగన్ వారిని పల్లెత్తు మాట అనలేదు. తన పాలనలోనే జంగారెడ్డిగూడెంలో కల్తీసారాకు 27 మంది బలైతే, అవన్నీ సహజమరణాలని అసెంబ్లీలో కట్టుకథలు చెప్పిన కల్తీమనిషి జగన్. అక్రమార్జనే ధ్యేయంగా జగన్ మద్యం ధరలు పెంచడంతో అలవాటు మానలేక శానిటైజర్ తాగి 47 మంది పేదలు చనిపోతే, జగన్ కరెన్సీ మత్తులో కిమ్మనలేదు. అలాంటి వ్యక్తి నేడు కూటమిప్రభుత్వం కల్తీ మద్యం అమ్ముతోందని నిందలేయడం తన కుట్ర రాజకీయాల్లో భాగమే. ఈ వ్యవహారంలో ఏ1 గా ఉన్న జనార్ధనరావు విచారణలో వెల్లడించిన వివరాలే అందుకు నిదర్శనం.

**కల్తీమద్యం వెలుగుచూసిన వెంటనే చంద్రబాబు కఠిన చర్యలు తీసుకున్నారు**

ములకలచెరువు, ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం ఘటన వెలుగుచూసిన వెంటనే కూటమి ప్రభుత్వం శరవేగంగా స్పందించింది. వెంటనే విచారణకు ఆదేశించింది. టీడీపీ నాయకులు (గతంలో వైసీపీ వారే) ప్రమేయముందని తెలిసిన వెంటనే వారిపై పార్టీ నాయకత్వం సస్పెండ్ వేటు వేసింది. ఎక్సైజ్ సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు కల్తీమద్యం తయారీ కేంద్రాలపై దాడులు చేసి పలువురిని అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి కల్తీమద్యం ఘటనను సీరియస్‌గా తీసుకుని సమగ్ర విచారణ నిమిత్తం నలుగురు ఐపీఎస్ లతో సిట్ ఏర్పాటు చేశారు. కల్తీమద్యమనే మాట వినపడ్డ ఉపేక్షించవని, చర్యలు కఠినంగా ఉంటాయని తేల్చిచెప్పారు.



**కల్తీమద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్.. పిల్లవేర్లు, ప్రధాన కొమ్మలు వైసీపీనేతలు.**

రాష్ట్రంలో కల్తీ మద్యమనే మహావృక్షానికి తల్లి వేరు జగన్ అయితే.. ఆయనకు సహకరించిన పలువురు వైసీపీనేతలు, అధికారులు పిల్లవేర్లు.. ప్రధాన కొమ్మలు. ఏపీలో మొదలైన కల్తీమద్యం మూలాలు ఖండాలు దాటి ఆఫ్రికా వరకు చేర్చడంలో జగన్ క్రిమినల్ బ్రెయిన్ దే కీలక పాత్ర. ప్రజలు.. రాష్ట్రం.. దేశం గురించి జగన్ ఆలోచించడు. ఆయన ధ్యాసంతా అవినీతి, అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదించడంపైనే ఉంటుంది. జగన్ విధ్వంసం.. వినాశనంతో సర్వం కోల్పోయిన రాష్ట్రానికి, ప్రజలకు చంద్రబాబు 15 నెలల్లోనే ఊపిరి పోశారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మద్యం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు : వీరంకి గురుమూర్తి

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో అయిదేళ్లపాటు ఇష్టారాజ్యంగా మద్యం వ్యాపారం చేసి కోట్లాది రూపాయలు దొడ్డిదారిన దోచుకున్న వైకాపా నాయకులకు మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మద్యం అంశంపై మాజీ మంత్రి గత అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వ సాగించిన మద్యం దందా, ల్యాండ్, శ్యాండ్, మైన్ దోపిడీలపై భగ్గుమన్నారు. కల్తీ మద్యం అమ్మకాలు సాగించింది వైకాపా ప్రభుత్వమేనని, జగన్ బాబాయి వివేకానందరెడ్డి మృతి వ్యవహారంపై నాడు నారాసుర రక్తచరిత్ర అని, కల్తీ మద్యంపై నేడు నారా వారి కల్తీసారా అంటూ కుట్రలు చేస్తూ, తన మానసిక పుత్రిక సాక్షిలో పిచ్చిరాతలు రాయించటం జగన్ నీచ చరిత్రకు నిదర్శనమన్నారు. వైకాపా నాయకులు నోటికి వచ్చిన వ్యాఖ్యలు చేస్తూ రోడ్లెక్కి మాట్లాడటం వైకాపా నీచ సంస్కృతికి గొడ్డలిపెట్టు అని, గత చరిత్రను మరచి నోరుజారితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలోనే కల్తీ మద్యం కేంద్రాలు నడుస్తున్నాయని, కల్తీ మద్యం తయారీదారుడు జనార్ధనరావు .. జోగి రమేష్ లు చిన్ననాటి స్నేహితులని, గత నెల 24న ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధనరావును 23న జోగి రమేష్ ఎందుకు ఇంటికి పిలిపించుకున్నారో, సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకే తన మిత్రుడు జనార్ధనరావుతో జోగి రమేష్ కల్తీ మద్యం తయారీకి వెన్నుదన్నుగా నిలిచాడన్నారు. వైకాపా నాయకులు బతుకులు ప్రజలందరికీ తెలుసని, వైకాపా ప్రభుత్వ పాలనంతా అవినీతిమయమేనని, నీతి, నిజాయితీలకు పాతర వేసిన మీరు ప్రజాగ్రహానికి గురై నేరుగా ప్రజల్లో వెళ్లే ధైర్యం లేక ఏదో ఒక



అంశాన్ని సాకుగా చూపి పబ్బంగడుపుకుంటారని, మొసలి కన్నీరు కార్చుతారని ఎద్దేవా చేశారు. గత అయిదేళ్లపాటు వైసిపి ప్రభుత్వం మద్యం వ్యాపారం చేసిన తీరు చూస్తే, వైకాపా హయాంలో అమ్మిన నకిలీ మద్యం తాగి సుమారు 30వేల మంది బలైపోయారని, లక్షలాది మందికి కిడ్నీలు లివర్లు పక్షవాతం వచ్చే ఇబ్బంది పడ్డారని అన్నారు. నాడు మీ ఆగడాలను ప్రశ్నించిన అమాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి వారు ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపించిన పాపం మిమ్మల్ని వదిలిపెట్టదన్నారు.

## జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్

**●జీఎస్టీ తగ్గింపుపై పామర్రు నియోజకవర్గ వీరంకి లాకులలలో విస్తృత ప్రచారం**

పామర్రు (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో, వ్యాపారుల్లో అవగాహన కల్పించేందుకు జీఎస్టి, వివిధ శాఖల అధికారులు ఆధ్వర్యంలో మంగళవారం వీరంకి లాకులలలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ అవగాహన ప్రచార ర్యాలీస్థానిక మీసేవ నుంచి ప్రారంభమై శుభం కళ్యాణ మండపం వరకు సాగింది. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలు పై వ్యాపారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. దీని కోసం ఇంటింటా ప్రచార అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టమన్నారు. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలు, వ్యాపారులు వద్దకు వెళ్లి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరె ప్రయోజనాలను వివరిస్తున్నామన్నారు. జీఎస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాల వస్తువుల ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జీఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యయమని మంత్రి పేర్కొన్నారు. ఈనెల 19 వరకు జీఎస్టీపై



ప్రజలకు అవగాహన కలిగేలా అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో కూటమి పార్టీ నాయకులు పాల్గొనాలని సూచించారు.

## జీఎస్టీ తగ్గింపు సామాన్యుడికి ఎంతో ఊరట : బాబు యాదవ్

వరికుంటపాడు (చైతన్యరథం): దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ పై విప్లవాత్మకమైన పెనుమార్పులు తీసుకొని వచ్చి జీఎస్టి వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని మాజీ జడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చంచల బాబు యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన ఉదయగిరిలో టిడిపి మండల కన్వీనర్ చింతలబోయిన బయన్న యాదవ్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ అనేక రకాలైన వస్తువుల పైన 20 శాతం ఉన్న జీఎస్టీ ని 15 శాతానికి తగ్గించి ప్రజలకు మేలు చేకూర్చినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం పడకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో మేలు చేకూర్చాలని దానివల్ల ప్రతి పేదవానికి చిరు వ్యాపారస్తులకు 5000 నుంచి పదివేల



రూపాయల వరకు లబ్ది చేకూరే అవకాశం ఉందని అన్నారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని అదేవిధంగా సూపర్ జీఎస్టీ ద్వారా కూడా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.

## ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే మంత్రి నారాయణ లక్ష్యం

**●నెల్లూరు 47వ డివిజన్‌లో "నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్" వైద్య శిబిరం ఏర్పాటు**



నెల్లూరు (చైతన్యరథం): ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యవేక్షణలో నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ వైద్య శిబిరాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని నెల్లూరు 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్ కుక్కలగుంట మహాలక్ష్మి గుడి సెంటర్ వద్ద నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ హాస్పిటల్స్ ఆన్ వీల్స్ పిఆర్ఓ నరసింహారెడ్డిని సంప్రదించి, 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు వైద్యుల వద్ద సలహాలు తీసుకున్నారు. వైద్యులు ఉచితంగా షుగర్, బీపీ, స్కానింగ్, ఈసీజీ, కంటి పరీక్షలు వంటి పలు సేవలను అందించారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య సౌకర్యం కోసం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నగరంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జిలను పరిశీలించిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్



పూతలపట్టు (చైతన్యరథం): నియోజకవర్గంలోని తవణంపల్లె మండల పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు, వంతెనలు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మంగళవారం పరిశీలించారు. తవణంపల్లె మండలంలో పూతలపట్టులో మురళీమోహన్ పర్యటించి అరగొండ–మాధవరం రోడ్డులో వరదనీటి ప్రవాహానికి దెబ్బతిన్న వంతెనను, అరగొండ నుండి అరగొండ గొల్లపల్లికి వెళ్లే మార్గంలో దెబ్బతిన్న మరో వంతెనను, తొడతర గ్రామానికి సమీపంలో వరద నీటి కారణంగా నాశనమైన వంతెనను స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడి త్వరితగతిన రాకపోకలు సాగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే దృష్ట్యా ఆర్ అండ్ బి మంత్రితో ఫోన్ ద్వారా మాట్లాడి, దెబ్బతిన్న వంతెనలను తక్షణమే మరమ్మతు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి మరియు మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గూగుల్ వైజాగ్ రావడం... మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి

**●హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్**




తిరుపతి (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గూగుల్ సంస్థ వైజాగ్‌లో స్థాపించడం వెనుక మంత్రి నారా లోకేష్ బాబు నిరంతర కృషి ఉందని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తెలియజేశారు. తిరుపతిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్ మాట్లాడారు. గూగుల్ సంస్థ వైజాగ్ లో నెలకొల్పడం వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తాయన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడుకి, మంత్రి నారా లోకేష్ బాబుకి దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయినా విషయాన్ని గుర్తు చేశారు. అమరావతి రాజధాని నిర్మాణం అంచెలంచెలుగా జరుగుతుందని, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అహంకారానికి అమరావతి నిర్వీర్యమైందని బాధపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇంటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై చంద్రబాబు, లోకేష్ చర్చించడం అభినందనీయమన్నారు. దేశంలో జీఎస్టీ తగ్గడం వలన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గాయని ఆ ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు చదువుతో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్ బాబుకి దక్కిందన్నారు. కూటమి ఆదేశాల మేరకు శ్రీనివాస మంగాపురం నుండి శ్రీకాళహస్తి వరకు స్వర్ణ ముఖ్య నది పరివాహ ప్రాంతాన్ని సుందర ప్రాంతంగా తీర్చిదిద్దాలని అనుకోవడం రాష్ట్ర అభివృద్ధిలో భాగమన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు 15 నెలల పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, ఉచిత బస్సు, పెన్షన్లు పెంచడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అయిందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతి, వైజాగ్ రెండు ప్రాంతాలు రాకెట్ వేగంతో అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్‌తో పాటు రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, శ్రీ గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, టీడీపీ నేతలు రవిశంకర్ యాదవ్, శ్రీరాములు, రామారావు, చెంగయ్య పాల్గొన్నారు.

## గూగుల్ రాకతో రాష్ట్రానికి సరికొత్త కళ వచ్చింది : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా ప్రపంచం గర్వించదగ్గ సంస్థ గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకురావడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు, మంత్రివర్యులు నారా లోకేష్ గారు అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తుండటంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. విశాఖ కేంద్రంగా గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేలా ఎంవోయూ కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. యంగెస్ట్ స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హై ఎస్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ స్టేట్ గా నిలుస్తోందని స్పష్టం చేశారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సాధించడం ఇదే తొలిసారని అన్నారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రావడం టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, ఇప్పుడు కూడా గూగుల్ విశాఖకు రావడం రాష్ట్ర అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారనుందని ఆకాంక్షించారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే.. వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఈ గూగుల్ హబ్ లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడతాయని పేర్కొన్నారు.



జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

## పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులపై హర్షం

**●సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం**

అనంతపురం (చైతన్యరథం): ఎన్నో ఏళ్లుగా ఎదురు చూపులతో ఉద్యోగాలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం దసరా, దీపావళి కానుక ఇచ్చిందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పంచాయతీల పునర్నిర్మాణం.. పునర్ వర్గీకరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతపురంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దీపావళి కానుకగా పంచాయతీలను నాలుగు గ్రేడ్‌లుగా విభజించి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిందన్నారు. పంచాయతీ ఉద్యోగులకు గత 48 ఏళ్ల నుంచి పదోన్నతులు లేని పరిస్థితి ఉండేదన్నారు. మిగతా శాఖల్లో పనిచేసే వారికి ముందుగానే పదోన్నతులు వస్తుంటాయన్నారు. పంచాయతీరాజ్‌శాఖలో అలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ సమస్యను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి వచ్చిన నేపథ్యంలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పంచాయతీలను జనాభా, ఆదాయం ఆధారంగా స్పెషల్ (రూర్బన్) గ్రేడ్, గ్రేడ్ -1, గ్రేడ్ -2, గ్రేడ్ -3లుగా విభజించి పాలన అందించనుందన్నారు. ఇక పంచాయతీ కార్యదర్శిలు పంచాయతీ అభివృద్ధి అధికారులుగా వ్యవహరించనున్నారు. 48 ఏళ్ల తరువాత పంచాయతీరాజ్‌శాఖలో ప్రక్షాళన జరుగుతుండడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందన్నారు.

## ఏపీకి గూగుల్ రాక ఒక గేమ్ ఛేంజర్

**●గూగుల్ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



కర్నూలు (చైతన్యరథం): గూగుల్ వంటి దిగ్గజ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం హర్షణీయమని రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో యువనేత లోకేష్ కృషితో ఏపీకి గూగుల్ కంపెనీ రావడం అభినందనీయమన్నారు. అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రతిష్టను తిరిగి నిలబెట్టి, పెట్టుబడుల హాబ్‌గా ఏపీని తీర్చిదిద్దడంలో లోకేష్ కృషి అనిర్వచనీయమన్నారు. చంద్రబాబు, లోకేష్ ఆధ్వర్యంలో కేవలం 15 నెలల కాలంలో.. 7 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలపడం, 6.2 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు పడటం రాష్ట్ర చరిత్రలోనే ఒక కీలక మైలురాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో గూగుల్ రాక ఒక గేమ్ ఛేంజర్. ప్రతిష్టాత్మక గూగుల్ రాకతో.. ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడుల వరద వెల్లువలా వస్తోందని ఆశాభావం. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడులకు సానుకూల వాతావరణం. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు గ్లోబల్ స్థాయి కంపెనీలు పోటీపడే పరిస్థితి నెలకొంటుందని మంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో సుస్థిరమైన ప్రభుత్వం ద్వారా పెట్టుబడిదారుల విశ్వాసం గెలుచుకోగలుగుతున్నామని, ఇటువంటి సుస్థిరమైన, నమ్మకమైన ప్రభుత్వం సుధీర్ఘకాలం రాష్ట్రంలో కొనసాగడం ద్వారానే అన్ని వర్గాల్లో నమ్మకం మరింత పెంపొందించగలమన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లపై కూటమి నేతల సమీక్ష



ఆళ్లగడ్డ (చైతన్యరథం): ఈనెల 16వ తేదిన కర్నూలులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించిన జనసమీకరణ ఏర్పాట్లపై మంగళశారం మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చి రాంప్రసాద్ కూటమి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... "ప్రధాన మంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన చారిత్రాత్మకం కానుంది. రాష్ట్ర అభివృద్ధి దిశగా కేంద్రం చేపట్టిన పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించనున్నారని తెలిపారు. 16వ తేదీ బహిరంగ సభలో విపరీతమైన ప్రజాసమూహం పాల్గొననుంది. ప్రతి నియోజకవర్గం నుండి బస్సుల ద్వారా భారీగా కార్యకర్తలు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి" అని అన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చి రాం ప్రసాద్ మాట్లాడుతూ... "ప్రధాన మంత్రి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంకల్పం స్పష్టమవుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని" ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక కూటమి నాయకులు, మండల సమన్వయకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ లోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి

**●పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**



రాప్తాడు (చైతన్యరథం): వచ్చే డిసెంబర్ లోగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పంచాయతీ రాజ్ శాఖ అధికారుల్ని ఆదేశించారు. రాప్తాడు నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ ఈఈలు, డిఈలు, ఏఈలతో ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, గ్రామ సచివాలయాల నిర్మాణాల గురించి చర్చించారు. వరల్డ్ బ్యాంక్, నాబార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో ప్రస్తుతం పనులు జరుగుతుండగా.. వాటి పురోగతి గురించి ఆరా తీశారు. పీఆర్ విభాగం పరిధిలో 11కోట్లతో 22బీటీ రోడ్లు నిర్మిస్తుండగా.. వీటిలో 6కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయి. మిగిలిన వాటిని ఎప్పటిలోగా పూర్తి చేశారని ఆరా తీశారు. అలాగే 22.80కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టగా.. ఇందులో దాదాపు 98శాతం వరకు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. ఈవికాక కొత్తగా 3.19కోట్లతో సీసీ రోడ్లకు నిధులు మంజురు కాగా ఈ పనులర్ త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. వాటితో పాటు మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన విలేజ్ హెల్త్ క్లినిక్ ల గురించి ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. మొత్తం 18పెండింగ్ లో ఉన్నాయని చెప్పగా.. వాటిని త్వరితగతిన పూర్తి చేసి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వీటితో పాటు ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ కింద 5విలేజ్ హెల్త్ క్లినిక్ లు నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ఒక్కొక్క క్లినిక్ 42లక్షలతో నిర్మిస్తున్నట్టు వివరించారు. 15వ ఫైనాన్స్ కింద అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు పరిధిలో 7, శ్రీసత్యసాయి జిల్లాలో 2క్లినిక్ లను 36లక్షలతో నిర్మిస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలోని వేపకుంట, కోనాపురం, నరసంపల్లి గ్రామాల్లో మూడు కొత్త సచివాలయాలు ఒక్కొక్కటి 32లక్షలతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. వీటిని త్వరిత గతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఇక నాబార్డ్ నిధులతో అమిదాలకుంట రోడ్డు 2కోట్ల 35లక్షలతో 6కిలోమీటర్ల మేర చేపట్టినట్టు చెప్పారు. కామారుపల్లి రోడ్డు 1.9కిలోమీటర్లు 80లక్షలతో నిర్మిస్తున్నట్టు వివరించారు. ఈ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి.. ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ఆరా తీశారు. వచ్చే డిసెంబర్ నాటికి ఎక్కడా పనులు పెండింగ్ లో ఉండకూదని ఎమ్మెల్యే సునీత అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ నిర్మాణాలు పూర్తి అయితే గ్రామీణ ప్రాంతంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లు పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తాయని ఆమె అన్నారు.

## రేపు కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన

**● పలు కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన... రూ.13,430 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**




కర్నూలు (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. తొలుత ఉదయం 11:15 గంటలకు ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన నంద్యాల జిల్లా శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానంలో పూజా కార్యక్రమంలో పాల్గొని దర్శనం చేసుకోనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12:15 గంటలకు శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని సందర్శించనున్నారు. ఈ స్మారక సముదాయం మధ్యలో ధ్యానంలో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహం, చుట్టూ ప్రతాప్‌గఢ్, రాజ్‌గఢ్, రాయగఢ్, శివనేరి కోటల నమూనాలు ఏర్పాటు చేశారు. 1677లో శివాజీ మహారాజు శ్రీశైల క్షేత్రాన్ని దర్శించిన చారిత్రక సందర్భాన్ని గుర్తు చేస్తూ ఈ స్మారకం నిర్మించారు.

**కర్నూలులో అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపన:**

ప్రధాని మోదీ అక్టోబర్ 16న మధ్యాహ్నం 2.30 గంటలకు కర్నూలులో రూ.13,430 కోట్ల విలువైన పలు కీలక ప్రాజెక్టులను శంకుస్థాపన, ప్రారంభం చేసి జాతికి అంకితం చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు పరిశ్రమ, విద్యుత్, రహదారులు, రైల్వేలు, రక్షణ తయారీ, పెట్రోలియం, సహజ వాయువు రంగాలకు సంబంధించినవి. ఇవి రాష్ట్ర మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలకు దోహదం చేస్తాయి.



**పవర్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు - దేశంలో మైలురాయి:**

కర్నూలు మూడు పూలింగ్ స్టేషన్‌లో రూ.2,880 కోట్ల వ్యయంతో 'ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ స్ట్రెంగ్తెనింగ్ ప్రాజెక్ట్'కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో భాగంగా 765 కేవీ డబుల్ సర్క్యూట్ ట్రాన్స్‌మిషన్ లైన్ (కర్నూలు మూడు -చిలకలూరిపేట) ఏర్పాటు కానుంది. దీని ద్వారా 6,000 ఎంవీఏ ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యం పెరగనుంది.

**పరిశ్రమలకు కొత్త ఊపు - ఓర్వకల్, కొప్పర్తి ప్రాజెక్టులు:**

కర్నూలు జిల్లా ఓర్వకల్ ఇండస్ట్రియల్ ఏరియా, కడప జిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల వ్యయం రూ.4,920 కోట్లు. NICDIT, APIIC సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్నాయి. ఇవి పూర్తయిన తర్వాత రూ.21,000 కోట్ల పెట్టుబడులు, ఒక లక్ష ఉద్యోగాలు రానున్నాయి.

**రోడ్ల అభివృద్ధి:**

అదేవిధంగా సబ్బవరం నుంచి విశాఖపట్నంలోని శీలానగర్ వరకూ ఆరు లేన్ గ్రీన్‌ఫీల్డ్ హైవే (రూ.960 కోట్లు)కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ రహదారి ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు పెంచుతుంది. అదే విధంగా రూ.1,140 కోట్ల విలువైన ఆరు రహదారి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. వీటిలో పీలేరు-కలూర్ నాలుగు లేన్ల రహదారి, కడప-నెల్లూరు సరిహద్దు రహదారి విస్తరణ, గుడివాడ-నూజెల్ల రైల్వే ROB, పాపఘ్ని వంతెన, కనిగిరి బైపాస్, ఎన్.గుండ్లపల్లి బైపాస్ విస్తరణ ఉన్నాయి.

**రైల్వే రంగంలో :**

వీటితో పాటు కొత్తవలస-విజయనగరం నాలుగో రైల్వే లైన్, పెందుర్తి-సింహాచలం నార్త్ రైల్వే పైవంతెన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే కొత్తవలస-బొడ్డవర, శిమిలిగూడ-గోరాపూర్ లైన్ డబ్లింగ్ పూర్తయిన రూ.1,200 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు.

**ఇంధన, రక్షణ రంగాలకు కొత్త ఊపు:**

గెయిల్ (GAIL) సంస్థ నిర్మించిన శ్రీకాకుళం-అంగుల్ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ (రూ.1,730 కోట్లు)ను దేశానికి అంకితం చేయనున్నారు. ఇది 124 కి.మీ. ఆంధ్రప్రదేశ్‌లో, 298 కి.మీ. ఒడిశాలో విస్తరించి ఉంది. అలాగే చిత్తూరులో రూ.200 కోట్లతో ఇండియన్ ఆయిల్ నిర్మించిన ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు. ఇది ఏడు జిల్లాల్లో 7.2 లక్షల కుటుంబాలకు ఎల్పీజీ సరఫరా చేయనుంది. రక్షణ రంగంలో కృష్ణా జిల్లా నిమ్మలూరు వద్ద రూ.360 కోట్లతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ నిర్మించిన నైట్ విజన్ పరికరాల తయారీ యూనిట్‌ను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. మొత్తం రూ.13,430 కోట్ల ప్రాజెక్టులతో మోదీ పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తుంది.

# పాక్ అలా చేస్తే ఈసారి ఊచకోతే

- మరోసారి పహల్గాం తరహాలో దాడి జరగొచ్చు
- లెఫ్టినెంట్ జనరల్ కటియార్

పహల్గాం తరహాలో పాకిస్థాన్ మరోసారి దాడికి యత్నించవచ్చని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్‌కుమార్ కటియార్ హెచ్చరించారు. అలాంటి ప్రయత్నాలే కనుక జరిగితే.. భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వస్తుందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చాం. కానీ దాయాది ఎప్పటికీ తన బుద్ధి మార్చు కోదు. పహల్గాం తరహాలో మరోదాడికి యత్నించ వచ్చు. అందుకే దాని ప్రతి కదలికపై మేం దృష్టిసారించాం. ఈసారి అలాంటి దుశ్చర్యలకు పాల్పడితే.. మనం ఇచ్చే సమాధానం



మామూలుగా ఉండదు" అని లెఫ్టినెంట్ జనరల్ మనోజ్‌కుమార్ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గరలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణ హోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది.

# బస్సులో మంటలు..15 మంది సజీవ దహనం

జైసల్మేర్: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో మంగళవా రం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. థైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదుపు తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు లో మంటలు చెలరేగి 15 మంది సజీవ దహనమయ్యారు. మరో 25 మంది గాయప డ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సును నిలిపివేశారు. నేషనల్ హైవేపై బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో



కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని ఆర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోకి తెచ్చాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.

# 71 మందితో బీజేపీ తొలి జాబితా విడుదల

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి ఊపందుకుంటోంది. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ 71 మంది అభ్యర్థులతో తొలి జాబితాను మంగళవారం ప్రకటించింది. ఈ జాబితాలో ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా పేర్లు చోటుచేసుకున్నా యి. ఎన్డీయే కూటమిలో భాగంగా 101 స్థానాల్లో బీజేపీ ఈసారి పోటీ చేస్తోంది. తారాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సామ్రాట్ చౌదరి పోటీ చేయనుం డగా, లఖిసరాయ్ నుంచి విజయ్‌సిన్హా పోటీ చేయనున్నారు. మరికొందరి పేర్లను బీజేపీ ప్రకటించింది.

*ఎన్నికల వేళ బీజేపీలోకి ఫోక్ సింగర్*

యువ ఫోక్ సింగర్‌గా మంచి పేరు తెచ్చుకున్న మైథిలి ఠాకూర్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీలో చేరారు. 25 ఏళ్ల మైథిలీ ఠాకూర్‌కు దర్భంగాలోని అలీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ టిక్కెట్ కేటాయించే అవకాశం ఉంది. బీహార్‌లోని మధుబని జిల్లా బేనిపట్టి ఆమె స్వగ్రామం. బీహార్ 'స్టేట్ ఐకాన్'గా ఎన్నికల కమిషన్ గతంలో నియమించింది. 2024 జనవరిలో అయోధ్య రామాలయం ప్రారంభోత్సవంలో ఆమె పాడిన 'మా శబరి' పాటను ప్రధాని ప్రశంసించారు.

# మిస్సింగ్ పిల్లల కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నోడల్ అధికారు లను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలిచ్చింది. తప్పిపోయిన



పిల్లల కేసులను పర్యవేక్షిం చడానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకోసం ఒక పోర్టల్ రూపొందించి.. దానిలో అన్ని వివరాలు పొందుపరచాలని ఆదేశించింది. పోర్టల్లో అదృశ్యమై న పిల్లల గురించి ఫిర్యాదు అందిన వెంటనే నోడల్ అధికారులు చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. పోర్టల్లో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా పిల్లలను కిడ్నాప్ చేసే నేరస్థులపై కేసులు నమోదు చేసి.. తగిన చర్యలు తీసుకోవచ్చని సూచించింది.



## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత

ఛత్తీస్‌గఢ్: మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపా ల్‌రావు అలియాస్ సోను పోలీసుల ఎదుట లొంగిపోయా రు. దాదాపు 60 మంది మావోయిస్టులతో కలిసి మంగళవా రం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా పోలీస్ ఉన్నతాధికా రుల ఎదుట ఆయన లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇటీవల మల్లోజుల లేఖ విడుదల చేసిన విషయం విదితమే. 2026, మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించ డమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోం ది. అందులో భాగంగా దేశంలో మావోయిస్టు లను దాదా పుగా నిర్మూలించింది. అలాగే ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యా న్ని సైతం భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నా యి. ఇప్పటికే భద్రత బలగాల చేతిలో వందలాది మంది మావోయిస్టులు మరణించగా..పలువురిని అరెస్ట్ చేశారు.

## వైద్య విద్యార్థినిపై అత్యాచారం..

## నిందితుడిని పట్టించిన సోదరి



పశ్చిమ బెంగాల్‌లో ఒరిస్సాకు చెందిన ఓ మెడికల్ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో అత్యాచారా నికి పాల్పడిన ముగ్గురునిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతేకాక నిందితులకు సహకరించిన మరో యువకుడిని కూడా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశా రు. అరెస్ట్‌లో అతడి సోదరి పోలీసులకు సాయం చేసింది. ఐదో నిందితుడిగా ఉన్న సఫీక్ దుర్గాపూర్‌లోని అందాల్ బ్రిడ్జి కింద దాక్కుని ఉండగా అతడి సోదరి రోజినా పోలీసులకు చేరవేసింది. దీంతో అక్కడి చేరుకున్న పోలీసు లు అతడిని పట్టుకున్నారు. తన సోదరుడు చేసిన తప్పునకు తగిన శిక్ష అనుభవించాలనే ఉద్దేశంతోనే పోలీసులకు సమా చారం ఇచ్చినట్లు నిందితుడి సోదరి మీడియాకు తెలిపింది. సోషల్ మీడియా వేదికగా ఆమెకు ప్రశంసలు వస్తున్నాయి. ప్రతి ఇంట్లో ఇలాంటి సోదరి ఉండాలని అభినందిస్తున్నారు.

## తేజస్విపై జన్‌సురాజ్ అభ్యర్థి

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రఘోపూర్ నియోజక వర్గం నుంచి పోటీకి ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సిద్ధమవు తుండగా..ఆయనకు పోటీగా ప్రశాంత్‌కిషోర్ సారథ్యంలోని 'జన్ సురాజ్' పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది.

# పూరన్ కేసులో బిగ్ ట్విస్ట్..ఏఎస్ఐ సందీప్ ఆత్మహత్య

- సూసైడ్ నోట్ రాసి సెల్ఫీ వీడియో
- పూరన్ అతి పెద్ద అవినీతిపరుడు
- కులవివక్ష అంటూ వ్యవస్థను నాశనం చేశాడని తీవ్ర ఆరోపణలు

హర్యానా: హర్యానా ఐపీఎస్ పూరన్ ఆత్మహత్య కేసులో ఇది భారీ ట్విస్ట్. హర్యానా లోని రోహ్‌తక్ జిల్లా సైబర్ సెల్‌లో పనిచేస్తోన్న ఏఎస్ఐ సందీప్ మంగళవా రం తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన పోలీసు శాఖలో కలకలం రేపింది. మూడు పేజీల సూసైడ్ నోట్, వీడియో సందేశం స్వాధీనం చేసుకున్నారు. అందులో ఇటీవల ఆత్మహత్యకు పాల్ప డ్డ ఐపీఎస్ అధికారి వై.పూరన్‌కుమార్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశాడు. ఆయన అత్యంత అవినీతికి పాల్పడ్డాడని, అక్రమాలపై తగినన్ని ఆధారాలు ఉన్నాయని తన సూసైడ్ నోట్‌లో ఏఎస్ఐ రాశారు. కుల వివక్షను ఉపయోగించుకుని పూరన్‌కుమార్ మొత్తం వ్యవస్థను



హైజాక్ చేశాడని, నిజాయితీపరులైన అధికారులను ఎంతో మందిని వేధించాడని ఆయన ఆరోపించారు. నిజం బయటపడేలా ఈ అవినీతిపై దర్యాప్తు కోరు తూ తాను తన ప్రాణాలను త్యాగం చేస్తున్నట్లు సూసైడ్ నోట్‌లో రాశారు. కాగా సందీప్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలోని సైబర్ సెల్‌లో పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం సందీప్ మృతదేహం ఒక ఇంట్లో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అతని సర్వీస్ రివాల్వర్ మంచం దగ్గర పడి ఉంది. డీఎస్పీ గులాబ్‌సింగ్ ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు కోసం ఎఫ్ఎస్ఎల్ నిపుణుడు డాక్టర్ సరోజ్ దహియాను పిలిపించారు.

## పూరన్ ఆత్మహత్యపై నిష్పాక్షిక విచారణ జరపాలి: రాహుల్‌గాంధీ

చండీగఢ్: హర్యానా సీనియర్ ఐపీఎస్ అధికారి వై.పూరన్‌కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. పూరన్‌కుమార్ కుటుంబసభ్యులను రాహుల్‌గాంధీ మంగళవారం కలుసుకుని వారిని ఓదార్చారు. అనంతరం మీడియాతో రాహుల్ మాట్లాడుతూ ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులు ఎంత విజయం సాధించినా అణిచివేత తప్పదనే తప్పుడు సంకేతాలు వెళ్లేలా చేస్తుందని అన్నారు. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకు లైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.

## హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్‌సింగ్

ఛండీగఢ్: హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్‌సింగ్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నియమించింది. ప్రస్తుతం హర్యానా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా ఓం ప్రకాశ్‌సింగ్ విధులు నిర్వహిస్తున్నారు. హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. తన సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్,రోహ్‌తక్ ఎస్పీ బిజార్డియా సహా 8మంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు రాశారు. వారి వేధింపులే తన ఈ ఆత్మహత్యకు కారణమంటూ ఆయన రాసిన లేఖలో స్పష్టం చేశారు. దాంతో రోహ్‌తక్ ఎస్పీ బిజార్డియాపై ప్రభుత్వం ఇప్పటికే బదిలీ వేటువేసింది.అలాగే డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవుపై ప్రభుత్వం పంపిం చింది. దీంతో కొత్త డీజీపీగా తాత్కాలిక నియామకం అనివార్యమైంది. పూరన్‌కుమార్ తెలుగు రాష్ట్రానికి చెందిన వారు.

# నౌకలపైనా సుంకాల యుద్ధం



**- ప్రత్యేక ఫీజులు ప్రకటించుకున్న డ్రాగన్, యూఎస్**
**- చివరి వరకూ పోరాడతాం: చైనా ప్రకటన**

అమెరికా–చైనా మధ్య ఇటీవల వాణిజ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్న సంగతి తెలిసిందే. బీజింగ్‌పై అదనంగా 100శాతం సుంకాలు విధిస్తున్నట్టు ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో ఇరుదేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం రాజుకుంది. తాజాగా ఇరుదేశాలు నౌకలపై పరస్పర ప్రత్యేక ఫీజులు ప్రకటించాయి. అమెరికా యాజమాన్యం నిర్వహణలో ఉన్న నౌకలు, యూఎస్ నిర్వహించే లేదా ఆ దేశ జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీలను వసూలు చేస్తున్నట్టు చైనా మంగళవారం ప్రకటించింది. అయితే, చైనా నిర్మించిన నౌకలకు ఈ ఫీజులనుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. అటు అమెరికా కూడా నేటినుంచి ఈ ఫీజుల వసూలు ప్రారంభించింది.

**చివరివరకూ పోరాడతాం: చైనా**

మరోవైపు, అమెరికా అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ స్పందించింది. “వాణిజ్య యుద్ధం.. టారిఫ్‌ల అంశంపై మా వైఖరి స్థిరంగా ఉంది. మీరు (అమెరికాను ఉద్దేశిస్తూ) యుద్ధం కోరుకుంటే మేం చివరివరకూ పోరాడతాం. అదే చర్చలు కావాలనుకుంటే మా తలుపులు తెరిచే ఉన్నాయి” అని వాణిజ్య మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు.

ప్రపంచంలో ఎక్కడా దొరకని అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఇటీవల చైనా నియంత్రణలు విధించింది. ఇకపై విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. ఇది ట్రంప్‌నకు కోపం తెప్పించింది. దీంతో బీజింగ్‌పై 100శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అవి నవంబరు 1నుంచిగానీ, అంతకుముందునుంచి గానీ అమల్లోకి వస్తాయని తెలిపారు. దీంతోపాటు చైనాకు అమెరికా సంస్థలు ఎగుమతి చేసే కీలక సాఫ్ట్‌వేర్‌లపైనా నియంత్రణలు విధిస్తామని వెల్లడించారు.

# ‘నోబెల్’ నిర్ణయంపై వెనెజువెలా భగ్గు

**నార్వేలో దౌత్య కార్యాలయం మూసివేత**



ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ శాంతి బహుమతిని వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాదో దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎంపికపై భగ్గుమన్న వెనుజువెలా ప్రభుత్వం ప్రతీకార చర్యలు చేపట్టింది. అందులోభాగంగా నార్వేలోని తమ దౌత్య కార్యాలయాన్ని మూసివేస్తున్నట్టు ప్రకటించింది. ఈమేరకు వెనెజువెలా విదేశాంగ మంత్రిత్వశాఖ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. తమ దౌత్య కార్యకలాపాల అంతర్గత పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మరోవైపు.. జింబాబ్వే, బుర్కినా ఫాసోవంటి దేశాల్లో తమ ప్రాతినిధ్యం పెంచుకునేందుకుగాను ఆస్ట్రేలియాలోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేస్తున్నట్టు పేర్కొంది. వెనెజువెలా ప్రభుత్వ నిర్ణయంపై నార్వే విదేశాంగ మంత్రిత్వశాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక విషయాల్లో తమ మధ్య విభేదాలు ఉన్నప్పటికీ.. వెనెజువెలాతో తాము చర్చలు కోరుకుంటున్నామని తెలిపింది. ఆ దిశగా పనిచేస్తుందని వివరించింది. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి ప్రకటించడం అనేది నార్వే ప్రభుత్వానికి చెందిన స్వతంత్ర నిర్ణయమని స్పష్టం చేసింది.

వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మచాదో దేశ ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకుగాను ఆమెకు ఈ పురస్కారం ఇస్తున్నట్టు నార్వే నోబెల్ కమిటీ పేర్కొంది. వెనెజువెలాకు ప్రస్తుతం నికోలస్ మదురో అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే, మదురో ఎన్నికను యూఎస్ సహా పలు దేశాలు గుర్తించలేదు. మచాదోకు నోబెల్ ప్రకటించడంపై అక్కడి ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. ఈ క్రమంలోనే దౌత్య కార్యాలయం మూసివేయడం గమనార్హం. ఇక, తనకు దక్కిన ఈ అవార్డును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితమిస్తున్నట్టు మచాదో పేర్కొన్నారు.

# ఆఫ్ఘాన్‌తో సంబంధాలకు బ్రేక్

**- ప్రతిష్టంభన నెలకొందన్న పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్**



అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. ఈక్రమంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అఫ్గాన్‌తోవున్న అన్ని సంబంధాలను నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు సంబంధించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ‘ప్రస్తుతం ప్రతిష్టంభన నెలకొంది. శత్రుత్వాలు లేవని మీరు చెప్పొచ్చు. కానీ ప్రస్తుత పరిస్థితులు దానికి ప్రతికూలంగా ఉన్నాయి. నేటికి దానితో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధాలు లేవు’ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో రెండు దేశాల మధ్యవున్న శత్రుత్వం తిరిగి ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా చర్చలకు అవకాశం ఉంటుందా? అనే ప్రశ్నకు.. బెదిరింపులతో కూడిన చర్చలు సరికావన్నారు. బెదిరింపులపై చర్చల అనంతరం చర్చలకు అంగీకరిస్తామన్నారు. ఈసందర్భంగా పాక్ సైనిక ప్రతిస్పందనకు ఆసిఫ్ మద్దతిచ్చారు. దాడికి ప్రతిదాడి సహజమన్నారు. పౌరులను, వారున్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోలేదన్నారు. కేవలం వారి రహస్య స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. అఫ్గాన్ పలు ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు. అక్కడ అంతర్జాతీయ ఉగ్రవాదం ఉందని ప్రపంచానికి తెలుసన్నారు. తెహ్రీక్–ఇ–తాలిబన్ పాకిస్థాన్ చీఫ్ నూర్ వలీ మెహ్సూద్ గురించి అడగ్గా.. తాము లక్ష్యంగా చేసుకున్న వ్యక్తి వారి భూభాగంలోనే ఉన్నారని ఆసిఫ్ బదులిచ్చారు. ఈ సందర్భంగా దౌత్య ప్రయత్నాల్లో నిజాయతీ అవసరమన్నారు.

**పొరుగు దేశాలు మాతో సంతోషంగానే ఉన్నాయి..**

తాజా ఉద్రిక్తతలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ మాట్లాడారు. పాక్ తప్ప.. పొరుగుదేశాలన్నీ తమతో సంతోషంగానే ఉన్నాయన్నారు. తమకు ఎవరితోనూ గొడవలు అక్కర్లేదన్నారు. అఫ్గాన్‌లో శాంతి ఉందన్నారు. పాక్ మాత్రమే మా పొరుగుదేశం కాదని, మరో ఐదు దేశాలున్నాయని వ్యాఖ్యానించారు. అవన్నీ తమతో సంతోషంగానే ఉన్నాయని స్పష్టం చేశారు.

# ట్రంప్‌కు పాక్ భజన!

**- ఉబ్బితబ్బిబ్బయిన అమెరికా అధ్యక్షుడు**
**- స్థాణువులైన ప్రపంచ అగ్రనేతలు**



ఇజ్రాయెల్–హమాస్‌ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులోని షర్మ్–షేక్‌లో శాంతి ఒప్పందంపై దేశాధినేతలు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఆయనంత గొప్ప అధ్యక్షుడు లేడన్నట్టు వ్యాఖ్యలు చేశారు. షరీఫ్ మాటలకు ట్రంప్ ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. చివరికి తాను మాట్లాడాల్సింది ఏమీ లేదంటూ చేతులెత్తేసి.. ఇంటికి వెళ్లిపోదామంటూ షరీఫ్‌తో చమత్కరించారు. షెహబాజ్ మాట్లాడుతూ.. ‘ఈ రోజు చరిత్రలో గొప్ప రోజుల్లో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన సాధ్యమైంది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు’ అని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్–పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. ‘భారత్– పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంతోపాటు కాల్పుల విరమణ సాధించడానికి ట్రంప్ అసాధారణ ప్రయత్నాలు చేశారు. భారత్– పాక్ రెండూ అణ్వస్త్ర శక్తులు. ఆ నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందం జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలేవారు కాదు’ అని వ్యాఖ్యానించారు.

ఇందుకుగాను నోబెల్ శాంతి బహుమతికి పాక్ ఆయన్ను నామినేట్ చేసింది. ఇది అందుకునేందుకు ఆయన అర్హుడు. ఇప్పటివరకు ఏడు యుద్ధాలు ఆపారు. ఇది ఎనిమిదవది’ అంటూ షరీఫ్ తన ప్రసంగాన్ని ముగించారు. షరీఫ్ ప్రసంగం నేపథ్యంలో అక్కడే ఉన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ నోటిమీద చేయి వేసుకొని చూస్తూ ఉండిపోయారు. షరీఫ్ ప్రసంగం అనంతరం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. షరీఫ్ ప్రశంసలతో ఉబ్బితబ్బిబ్బయిన ట్రంప్.. ఇది తాను ఊహించలేదన్నారు. ఇంకా తాను మాట్లాడేందుకు ఏమీ లేదంటూ.. ఇంటికి వెళ్దాం అంటూ చమత్కరించారు. దీంతో ప్రాంగణం మొత్తం నవ్వులు విరిశాయి.

# భళా.. డొనాల్డ్!

**- ట్రంప్‌నకు బైడెన్, క్లింటన్‌ల ప్రశంసలు**
**- మధ్యప్రాచ్యంలో శాంతి సాధ్యమైందని వ్యాఖ్య**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా రెండేళ్ల హమాస్ చెరలో ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలు స్వదేశానికి చేరుకున్నారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణకు చొరవ చూపిన ట్రంప్‌పై అంతర్జాతీయంగా ప్రశంసలు దక్కుతున్నాయి. చివరకు ట్రంప్ విధానాలను తీవ్రంగా విమర్శించే మాజీ అధ్యక్షుడు జోబైడెన్ కూడా అభినందించారు. గాజా డీల్‌ను స్వాగతించారు. ఆ ఒప్పందం కుదిరేలా మార్గం సుగమం చేయడం సామాన్యమైన విషయం కాదని పేర్కొన్న ఆయన... బందీల విడుదలపై హర్షం వ్యక్తంచేశారు. అమెరికాతోపాటు ఈ ప్రపంచం మద్దతుతో మధ్యప్రాచ్యం శాంతి మార్గంలో ఉందని బైడెన్ వ్యాఖ్యానించారు.

మరో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ట్రంపును ప్రశంసించారు. “హమాస్ దాడితో మొదలైన ఘర్షణవల్ల కలిగిన మానవ నష్టాన్ని చూడటం ఎంతగానో బాధించింది. ఇప్పుడు కాల్పుల విరమణ కుదరడం, 20మంది బందీలు విడుదల కావడం. గాజాలోకి మానవతా సహాయం వెళ్తుండటం గొప్ప విషయం. ఒప్పందం కుదిరేవరకు చొరవ చూపిన ట్రంప్, ఆయన యంత్రాంగం, ఖతార్, వివిధ దేశాలకు ఈ క్రెడిట్ దక్కుతుంది” అని ప్రశంసించారు. ఈ పొగడ్తలపై అధ్యక్షుడు ట్రంప్ సంతోషం వ్యక్తంచేశారు. “ఇదంతా చాలా బాగుంది. వారు వాస్తవాలు మాట్లాడుతున్నారు” అని పేర్కొన్నారు. కాగా.. గాజా శాంతి ఒప్పందానికి అధికార ముద్ర పడింది. ప్రపంచ దేశాల నేతల సాక్షిగా ఒప్పందంపై తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. తరువాత ఈజిప్టు, ఖతార్, తుర్కియేల అధినేతలు సంతకాలు చేశారు. దజన్లమంది వివిధ దేశాల అగ్రనేతల సమక్షంలో ఈ సంతకాలు జరగడం విశేషం. ఈజిప్టులోని షర్మ్ ఎల్–షేక్‌లో ఈ కార్యక్రమం జరిగింది.

# ‘చెప్పడం తప్పేకానీ.. చెప్పక తప్పడం లేదు’



ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అందమైన పొగడ్తలతో ముంచెత్తారు. ఈజిప్టులో శాంతి ఒప్పందంపై సంతకాల నేపథ్యంలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా దేశాధినేతల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ట్రంప్ మాట్లాడుతూ.. ‘నాకు అలా చెప్పేందుకు అనుమతి లేదు. ఎందుకంటే.. అలా చెబితే నా రాజకీయ జీవితం ముగుస్తుంది. కానీ, నేను ఆ అవకాశాన్ని తీసుకుంటాను. అందంగా ఉన్నారని పిలిచేందుకు మీకు ఎలాంటి అభ్యంతరం లేదు కదా? ఎందుకంటే మీరు అలా ఉన్నారు’ అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలకు మెలోనీతో సహా అక్కడి వారంతా నవ్వులు పూయించారు. ఈ సందర్భంగా మెలోనీ ఒక అద్భుతమైన నాయకురాలని ట్రంప్ అన్నారు. శాంతి ఒప్పందానికి సంబంధించి ఆమె ఇక్కడికి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.







ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా కుల్దీప్ యాదవ్

# రెండో టెస్ట్‌లో.. భారత్ సునాయాస విజయం

## - విండీస్‌తో సిరీస్ 2-0తో క్లీన్‌స్వీప్




ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ రవీంద్ర జడేజా

వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. రెండో టెస్టులో ఘన విజయం సాధించడంతో సిరీస్ భారత్ సొంతమైంది. రెండో టెస్టులో ఆఖరి రోజున మంగళవారం ఆటను 63/1 స్కోరుతో ప్రారంభించిన భారత్ ఆ తరువాత మరో రెండు వికెట్లు కోల్పోయి 121 లక్ష్యాన్ని పూర్తి చేసి సునాయాస విజయం అందుకుంది. కేఎల్ రాహుల్ (ఓవర్ నైట్ స్కోరు 25) 58 పరుగులు సాధించి అర్ధశతకంతో మెరిశాడు. 30 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో బరిలోకి దిగిన సాయి సుదర్శన్ 39 పరుగులు చేశాడు. విండీస్ బౌలర్ రోస్టన్ ఛేజ్ 2 వికెట్లు తీయగా, జోమెల్ వారికన్ ఒక వికెట్ తీశాడు.ంచారు.

తొలి ఇన్నింగ్స్లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ (175), శుభ్‌మన్ గిల్ (129), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) అదరగొట్టారు. కుల్దీ ప్ యాదవ్ (5/82), జడేజా (3/46) విజృంభించడంతో ఫస్ట్ ఇన్నింగ్స్ లో విండీస్ 248 పరుగులకే కుప్పకూలి 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్ మాత్రం కరేబియన్ జట్టు గొప్పగా పోరాడింది. కాంప్ బెల్ (115), షై హోప్ (103) సెంచరీలకు తోడు జస్టిన్ గ్రీవ్స్ (50), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించడంతో 390 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్ ఓడినా రెండో ఇన్నింగ్స్‌లో పట్టుదలతో పోరాడిన విండీస్ ప్లేయర్లు క్రికెట్ అభిమానులను మెప్పించగలిగారు.

కుల్దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, రవీంద్ర జడేజా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచారు.

వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన రెండు టెస్ట్‌ల్లోనూ విజయం సాధించిన భారత్ ప్రపంచ రికార్డును సమం చేసింది. ఒక ప్రత్యర్థి జట్టుపై వరుసగా పది టెస్ట్ సిరీస్ విజయాలను సాధించిన జట్టుగా ప్రపంచ రికార్డును సమం చేసింది. వెస్టిండీస్‌పై భారత్ సాధించిన 10వ టెస్ట్ సిరీస్ విజయం ఇది. ఇప్పటివరకు ఆ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉంది. విండీస్‌పై భారత్ విజయ పరంపర 2002లో ప్రారంభమైంది. అప్పటినుంచి ఇప్పటివరకు విండీస్‌తో ఒక్క టెస్ట్ సిరీస్‌ను కూడా టీమిండియా కోల్పోలేదు. తాజా విజయంతో విండీస్‌పై వరుసగా 10 సిరీస్ విజయాలు సాధించిన దక్షిణాఫ్రికా రికార్డును టీమిండియా సమం చేసింది. 1998-2024 మధ్య విండీస్‌పై దక్షిణాఫ్రికా వరుసగా 10 సిరీస్ విజయాలు సాధించింది.

**ప్రత్యర్థిపై వరుసగా అత్యధిక టెస్ట్ సిరీస్ విజయాలు:**

**ఇండియా - వెస్టిండీస్ (2002-25) - 10**
**దక్షిణాఫ్రికా - వెస్టిండీస్ (1998-24) - 10**
**ఆస్ట్రేలియా - వెస్టిండీస్ (2000-22) - 9**
**ఆస్ట్రేలియా - ఇంగ్లాండ్ (1989-2003)-8**
**శ్రీలంక - జింబాబ్వే (1996-20) - 8**

**స్వదేశంలో అత్యంత విజయవంతమైన మూడో జట్టు:**

టెస్ట్ క్రికెట్‌లో స్వదేశంలో అత్యధిక విజయాలు సాధించిన మూడో జట్టుగా కూడా భారత్ అవతరించింది. టీమిండియా ఇప్పటివరకు స్వదేశంలో 296 మ్యాచ్‌లు ఆడి 122 విజయాలు సాధించింది. భారత్ కంటే ముందు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఉన్నాయి.

**సాంప్రదాయం కొనసాగించిన గిల్**

కెప్టెన్‌గా తొలి టెస్టు సిరీస్ సాధించిన శుభ్‌మన్ గిల్.. ఎంఎస్ ధోనీ ప్రారంభించిన సంప్రదాయాన్ని కొనసాగించాడు. బీసీసీఐ కార్యదర్శి రాజీవ్ శుక్లా చేతులమీదుగా విన్నింగ్ ట్రోఫీ అందుకున్న గిల్.. దానిని జట్టులోకి కొత్తగా వచ్చిన నారాయణ్ జగదీశన్ చేతికి అందించాడు.

పక్కనే ఉన్న రవీంద్ర జడేజా ఆట పట్టించేందుకు జగదీశన్ నుంచి ట్రోఫీ లాక్కొని మళ్లీ అతనికే ఇచ్చాడు. అనంతరం గిల్, యశస్వి జైస్వాల్ ట్రోఫీ పట్టుకొని ఫొటోలకు పోజులిచ్చారు. హెడ్ కోచ్ గంభీర్ తో కలిసి గిల్, కుల్‌దీప్ ప్రత్యేకంగా ఫొటోలు దిగారు. చివరకు జట్టుసభ్యులు, సహాయక బృందం ట్రోఫీ ముందు గ్రూప్ ఫొటోకు పోజులిచ్చారు. జట్టులో కొత్తగా వచ్చిన ఆటగాళ్లకు ట్రోఫీని అందించే సంప్రదాయాన్ని ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు ప్రారంభించాడు. తర్వాత కెప్టెన్లుగా వ్యవహరించిన విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. ఇప్పుడు గిల్ కూడా అదే పంథాను అనుసరిస్తున్నాడు.

# బీహార్ రంజీ జట్టు

## - వైస్ కెప్టెన్‌గా వైభవ్ సూర్యవంశీ



పాట్నా: బాల బ్యాటింగ్ సంచలనం, పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీ బీహార్ రంజీ జట్టు వైస్ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. బుధవారం మొదలయ్యే ఈ రంజీట్రోఫీ సీజన్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్టు బిహార్ క్రికెట్ సంఘం సోమవారం ప్రకటించింది. దాంతో రంజీట్రోఫీ చరిత్రలో అతి చిన్న వయస్సులో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న క్రికెటర్‌గా వైభవ్ చరిత్ర సృష్టించనున్నాడు. వైభవ్ గత సీజన్‌లో 13 ఏళ్లప్పుడు రాజస్థాన్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసి రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. సకీబుల్ గనీని బీహార్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు.

# కోహ్లి రెండు సెంచరీలు చేస్తాడు



టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికిన స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ త్వరలో ఆస్ట్రేలియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌లో తిరిగి బరిలోకి దిగనున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ ఆడాలనుకుంటున్న వీరిద్దరికీ ఆసీస్‌తో సిరీస్ కీలకం కానుంది. ఈ నేపథ్యంలో భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రోహిత్, కోహ్లి ఆటను చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపాడు. ఫిట్‌నెస్ విషయంలో విరాట్‌కు తిరుగులేదన్నాడు. కోహ్లి ఫిట్‌నెస్ గురించి ఎటువంటి ఆందోళన అవసరం లేదు. ఈ విషయంలో అతను ఎంతో పర్ఫెక్ట్. ప్రస్తుతం అతనితో కలిసి ఆడుతున్న వారిలో చాలా మంది కంటే ఫిట్‌గా ఉన్నాడు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్లో కోహ్లి ఫిటెస్ట్ ప్లేయర్ అని నిస్సందేహంగా చెప్పొచ్చు. అతని ఆట కోసం ఎదురుచూస్తున్నా. విరాట్ మరింత కాలం వన్డేల్లో కొనసాగాలని కోరుకుంటున్నా. ఆస్ట్రేలియా కోహ్లికి ఇష్టమైన ప్రదేశం. అక్కడ టన్నుల కొద్దీ పరుగులు రాబట్టాడు. మరోసారి రాణిస్తాడని నమ్మకంగా ఉన్నా. మూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు సెంచరీలు చేస్తాడని ఆశిస్తున్నా. రోహిత్ కూడా మంచి ప్రదర్శన చేసి జట్టు విజయానికి తోడ్పడాలని కోరుకుంటున్నానని భజ్జీ పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై 29 వన్డేలు ఆడిన విరాట్ 51.03 సగటుతో 1,327 పరుగులు చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు, ఆరు అర్ధ శతకాలున్నాయి.

# రసవత్తరంగా తొలి టెస్ట్

## సౌతాఫ్రికా విజయ లక్ష్యం 277, ప్రస్తుతం 51/2 - రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్‌ను కుప్పకూల్చిన ముత్తుసామి



లాహెూర్ వేదికగా పాకిస్థాన్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ రసవత్తరంగా సాగుతోంది. 277 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు మూడో రోజు మంగళవారం ఆట ముగిసే సరికి 51/2 తో నిలిచింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించిన పాకిస్థాన్ రెండో టెస్ట్‌లో కుప్పకూలింది. సౌతాఫ్రికా స్పిన్నర్ సెనురన్ ముత్తుసామి (17-1-57-5) ధాటికి పాక్ రెండో ఇన్నింగ్స్ 167 పరుగులకే కుప్పకూలింది. అతనికి సైమన్ హార్మర్ (14.1-3-51-4) తోడవటంతో పాక్ బ్యాటర్లు నిలవలేకపోయారు. ముత్తుసామి తొలి ఇన్నింగ్స్‌లో 6, రెండో ఇన్నింగ్స్‌లో 5 సహా మ్యాచ్ మొత్తంలో 11 వికెట్లు తీసి పాక్‌ను దెబ్బకొట్టాడు.

పాక్ రెండో ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసిన బాబర్ ఆజమ్ టాప్ స్కోరర్ కాగా.. అబ్దుల్లా షఫీక్ (41), సౌద్ షకీల్ (38) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. మరో ఇద్దరు రిజ్వాన్ (14), నౌమన్ అలీ (11)) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం (109 పరుగులు) కలుపుకుని పాక్ సౌతాఫ్రికా ముందు 277 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఈ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా త్వరగానే రెండు వికెట్లు కోల్పోయింది. ఏడెన్ మార్క్రం (3), వియాన్ ముల్డన్ (0)లను నోమన్ ఆలీ అవుట్ చేశాడు. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ హీరోలు టోనీ డి జోర్జి (16), రియాన్ రికెల్‌టన్ (29) క్రీజులో ఉన్నారు.

**శతక్కొట్టిన జోర్జి**

అంతకుముందు టోనీ డి జోర్జి బాధ్యతాయుతమైన శతకంతో (104) మెరవడంతో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేయగలిగింది. ఓ పక్క సహచరులంతా విఫలమైనప్పటికీ జోర్జి మాత్రం పట్టుదలతో ఆడి తన జట్టును ఆదుకున్నాడు. సౌతాఫ్రికా ఇన్నింగ్స్ లో జోర్జితో పాటు ర్యాన్ రికెల్టన్ (71) ఒక్కడే రాణించారు. పాక్ వెటరన్ స్పిన్నర్ నౌమన్ అలీ ఆరు వికెట్లు తీసి సౌతాఫ్రికాను దెబ్బకొట్టాడు. నౌమన్‌కు సాజిద్ ఖాన్ (3/98) సహకరించాడు.

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్ లో 378 పరుగులకు ఆలౌటైంది. పాక్ ఇన్నింగ్స్ లో నలుగురు అర్ధ సెంచరీలతో రాణించారు. ఇమామ్ ఉల్ హక్ (93), సల్మాన్ అఘా (93) తృటిలో సెంచరీలు మిస్ కాగా.. కెప్టెన్ షాన్ మసూద్ (76), మహ్మద్ రిజ్వాన్ (75) భారీ అర్ధ సెంచరీలు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో సెనురన్ ముత్తుసామి 6 వికెట్లు తీయగా.. ప్రెనెలన్ సుబ్రాయన్ 2, రబాడ, హార్మర్ తలో వికెట్ తీశారు.

# మీసాల పిల్లా.. ఫుల్ లిరికల్..



'మన శంకర వరప్రసాద్ గారు' లోని 'మీసాల పిల్ల' ఫుల్‌సాంగ్ (లిరికల్ వీడియో) వచ్చేసింది. దసరా సందర్భంగా విడుదలైన ఈ సాంగ్ ప్రోమో విశేషంగా అలరించిన సంగతి తెలిసిందే. అందులోని చిరంజీవి స్టయిలిష్ లుక్, ఆయన గ్రేస్, ఉదిత్ నారాయణ్ వాయిస్‌కు ఫిదా అయిన వారంతా పూర్తి పాట ఎప్పుడొస్తుందా? అని ఎదురుచూశారు. చిత్ర బృందం తాజాగా ఆ సర్‌ప్రైజ్‌ను ఇచ్చింది. భాస్కరభట్ల రాసిన పాటకు భీమ్స్ సంగీతం అందించారు. ఉదిత్‌తో కలిసి శ్వేతా మోహన్ పాడారు. చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# శ్రీలీల.. నెవర్ బిఫోర్ లుక్!

ప్రస్తుతం తెలుగు సినిమా దగ్గర విజయాపజయాలతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో దూసుకెళ్తున్న హీరోయిన్ శ్రీలీల. పాన్ ఇండియా లెవెల్లో బిజీగా ఉన్న ఈ యంగ్ హీరోయిన్‌నుంచి ఓ ఆసక్తికర అనౌన్స్‌మెంట్ ఇపుడు వచ్చింది. తన నుంచి ఓక్రేజీ పోస్టర్ బయటకి రాగా.. అందులో నెవర్ బిఫోర్ లుక్‌లో శ్రీలీల కనిపిస్తుంది. అయితే ఇప్పుడు శ్రీలీల ఏజెంట్ మిర్చి అంటూ ప్రొజెక్ట్ చేసుకుంటుంది.ఒక స్టైలిష్ ఏజెంట్ లుక్‌లో వదిలిన ఈపిక్ ఫ్యాన్స్‌లో మంచి ఆసక్తి రేకెత్తించింది. ఇది కొత్త సినిమానా? లేక ఏదన్నా ఓటిటి షోనా? అనేది మాత్రం ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు.అలాగేమిగతా డీటెయిల్స్‌ని శ్రీలీల ఈ అక్టోబర్ 19న రివీల్ చేయనున్నట్టుగా హింట్ ఇచ్చింది. అంతేకాకుండా ఇది మరో హిందీ ప్రొజెక్ట్ అన్నట్టుగా తెలుస్తుంది. సో,19 వరకు ఆగితేగానీ శ్రీలీల ఏజెంట్ మిర్చి వెనుక ఉన్న ట్విస్ట్ ఏంటి? అనేది రివీల్ కాదు.

# ఓటీటీలో వార్-2 రికార్డు



సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంచైజీలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించారు. కియారా అద్వాణీ కథానాయిక. ఆగస్టులో విడుదలైన మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన విషయం తెలిసిందే. అయితే, ఓటీటీలో మాత్రం రికార్డుస్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంటోంది. ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగుకు అందుబాటులోకి వచ్చింది. తాజాగా ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ అత్యధిక వీక్షణలు సొంతం చేసుకున్న చిత్రాల జాబితాలో 'వార్ 2' టాప్‌లో ఉన్నట్టు తెలిపింది. అక్టోబర్ 6నుంచి అక్టోబర్ 12 వరకూ వచ్చిన వీక్షణల ఆధారంగా వెల్లడించినట్టు చెప్పింది. 'వార్ 2'కు అత్యధికంగా 3.5 మిలియన్ల వీక్షణలు వచ్చినట్టు ప్రకటించింది. దీంతో గతవారం ఇండియాలోనే ఎక్కువమంది చూసిన సినిమాగా వార్-2' నిలిచింది. ఇక థియేటర్‌లో వార్-2, కూలీ ఒకేసారి విడుదలై పోటీపడ్డాయి. తాజాగా 'కూలీ' హిందీ వెర్షన్ కూడా గతవారం ఓటీటీలో విడుదలైంది. అయితే హిందీలో 'కూలీ'ని 'వార్-2' అధిగమించింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి.

# స్వీయ నియంత్రణ ఉండాలి



సినిమాకు సంబంధంలేని అంశంపై నటుడు సిద్ధు జొన్నలగడ్డను ఓ మహిళా జర్నలిస్టు ప్రశ్నించడం నెట్టింట హాట్ టాపిక్‌గామారింది. తన కొత్త సినిమా 'తెలుసు కదా' ప్రచారంలో భాగంగా మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిద్ధు ఆ అంశంపై స్పందించారు. "చేతిలో మైక్ ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడడం సరైంది కాదు. ఆమె అన్న మాట నాకు వినిపించింది. కానీ, అప్పుడు పట్టించుకోలేదు. ఏం సమాధానం ఇవ్వగలం. అలాంటి ప్రశ్నలు అడగకూడదని తమకు తామే తెలుసుకోవాలి. సినిమాలో హీరో అండర్ కవర్ పోలీసు అయినంత మాత్రాన.. బయట కూడా ఎన్‌కౌంటర్ చేస్తుంటాడా?" అని పేర్కొన్నారు. సినిమాలో మీరు ఇద్దరు హీరోయిన్లతో నటించారు. నిజ జీవితంలోనూ మీరు ఉమనైజరా?' అని 'తెలుసు కదా' ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో మహిళా జర్నలిస్టు అడిగారు. 'ఇది వ్యక్తిగత ఇంటర్వ్యూ కాదు కదా' అని సిద్ధు సమాధానమిచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌లో విలేకరులు ఆ ప్రస్తావన తీసుకురాగా.. సిద్ధు రియాక్ట్ అయ్యారు. ఆయన పంచుకున్న మరికొన్ని విశేషాలివీ.. "డీజే టిల్లు'తో గొప్ప విజయాన్ని అందుకున్నావు. 'జాక్'తో పరాజయం ఎలా ఉంటుందో చూశావు. వీటికిమించి ఇంకేం ఉండదు. జీవితంలో ఏం జరిగినా అది ఈ రెండింటి మధ్యే' అని దర్శకుడు కొరటాల శివ ఓసారి నాతో అన్నారు. నాక్కూడా అది కరెక్ట్ అనిపించింది. 'టిల్లు స్క్వేర్'కి సంబంధించి రెండు సన్నివేశాలు రాసేటప్పుడు, వాటిని తెరకెక్కించేటప్పుడు నాకు బాగా నవ్వొచ్చింది. కానీ, సినిమా విడుదయ్యాక ఓ థియేటర్‌లో ఆ సీన్లు వచ్చినప్పుడు ప్రేక్షకులెవరూ నవ్వలేదు. కొన్నిసార్లు మనం అనుకున్నవి అనుకున్నట్టుగా జరగవు" అని అన్నారు.

**'తెలుసు కదా' సెన్సార్ రిపోర్టు**

కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన తెరకెక్కించిన తొలి చిత్రం 'తెలుసు కదా'. రాశీఖన్నా, శ్రీనిధిశెట్టి హీరోయిన్లు.ఈ రొమాంటిక్ డ్రామా మూవీ శుక్రవారం విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. కొన్ని సన్నివేశాలపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేయగా.. చిత్ర బృందం తగిన మార్పులు చేసినట్టు సమాచారం.

# నటనలో కష్టాలు చెప్పాలనే...



ఇటీవల సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. "అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆ రోజుల్లో మేం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సరిగ్గా తినాలి. ఎప్పుడూ ఒకే లుక్‌లో ఉండాలి. అలా ఉండటం చాలా ఒత్తిడిగా ఉంటుంది. ఇది మిగతా ఉద్యోగులకు ఉండదు. ఆ ఉద్దేశంతోనే నేను పోలిక చెప్పాను"

"ఆఫీసులలో ఉన్నట్లు నటీనటులకు బ్రేక్ టైం ఉండదు. 9నుంచి 5 వరకూ ఉద్యోగం చేసేవారు మధ్యలో టీ బ్రేక్ తీసుకోవచ్చు. లేదంటే కొంత సమయం విశ్రాంతి తీసుకోవచ్చు. యాక్టర్లు అలా చేయలేరు. షూటింగ్‌లో విరామ సమయంలో కూడా అందరి కళ్లు నటీనటులపైనే ఉంటాయి. నవ్వినా, కదులుతున్నా, కూర్చున్నా.. ఏం చేసినా ప్రతిక్షణం పరిశీలిస్తూనే ఉంటారు" అని కాజోల్ షూటింగ్ ఇబ్బందులను ప్రస్తావించారు.

# అన్ని ఫార్మాట్లలో.. బాహుబలి!

లేటెస్ట్‌గా పాన్ ఇండియా లెవెల్లో మంచి హైప్‌వున్న రీ రిలీజ్ చిత్రమే "బాహుబలి ది ఎపిక్". తెలుగు, ఇంకా ఇండియన్ సినిమా ముఖ చిత్రాన్ని మార్చేసిన రెండు సినిమాలు కలిపి ఒకే చిత్రంగా దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి అండ్ టీం ఇప్పుడు గ్రాండ్ లెవెల్లో తీసుకొస్తున్నారు. ఇలా హీరో ప్రభాస్ అభిమానులు మాత్రమే కాకుండా మిగతా ఆడియెన్స్ కూడా ఎగ్జైటింగ్‌గా ఎదురు చూస్తున్న సినిమాకి అంతే రీతిలో ఎపిక్ ప్లానింగ్‌లని మేకర్స్ చేస్తున్నారు. వరల్డ్ వైడ్‌గా థియేటర్స్‌లో ఉన్నటువంటి ముఖ్య ఫార్మాట్‌లు అన్నిట్లో సినిమాని అప్డేట్ చేసి రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. ఐమ్యాక్స్, డాల్బీ సినిమా, 4డిఎక్స్, డి బాక్స్ ఇంకా ఎపిక్యూ, ఐస్ థియేటర్స్ అలానే హైదరాబాద్ బిగ్గెస్ట్ స్క్రీన్ పీసీఎక్స్ ఫార్మాట్‌లలో కూడా రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. దీనితో ఒక ఎపిక్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ని బాహుబలి ది ఎపిక్ అందించనుంది అని చెప్పవచ్చు. ఇక ఈ అవైటెడ్ రీరిలీజ్ ఈ అక్టోబర్ 31న పాన్ ఇండియా భాషల్లో కానుంది.

# నన్ను మానసికంగా దెబ్బతీసింది

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్ హీరోగా అనుభవ్ సిన్హా దర్శకత్వంలో వచ్చిన సినిమా 'రా.వన్'. 2011లో విడుదలైన సినిమా అనుకున్న స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. తాజాగా ఈ చిత్రం గురించి దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని బాక్సాఫీస్ ఫలితం తనపై ఎంతో ప్రభావం చూపించిందన్నారు. అప్పుడు ప్రేక్షకులకు నచ్చలేదు కానీ, ఇప్పుడు దానిని ఆదరిస్తున్నారన్నారు. "నేను ఇప్పటికీ ఆ సినిమాను మర్చిపోలేకపోతున్నా. చాలామంది దాని గురించి అడుగుతున్నా. వారంతా ఇప్పుడు నచ్చిందని చెబుతున్నారు. కానీ, ఆ సమయంలో అది ఫ్లాప్ అయింది. నేను షారుక్‌తో చేసిన చిత్రం ఫ్లాప్ అయిందని అందరూ అనుకున్నారు. అది నన్ను మానసికంగా దెబ్బతీసింది. దానినుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. ఆయనతో కలిసి పనిచేయడం నా అదృష్టం. ఒక స్టార్‌కంటే ఆయన విలువలు తెలిసిన మనిషిగా నాకు చాలా ఇష్టం. అగ్ర హీరో అయినప్పటికీ మధ్యతరగతి వ్యక్తిలా ఉంటాడు. అతడినుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. షారుక్‌తో కలిసి వర్క్ చేయడానికి నేను ఎప్పుడూ సిద్ధమే" అని తెలిపారు.

2011లో షారుక్ హీరోగా సైన్స్ ఫిక్షన్ సూపర్‌హీరో ఫిల్మ్‌గా 'రా.వన్' రూపొందింది. అర్జున్ రాంపాల్, కరీనాకపూర్ కీలక పాత్రల్లో నటించారు. షారుక్ సొంత బ్యానర్ రెడ్ చిల్లీస్ ఎంటర్టైన్మెంట్స్‌పై గౌరీఖాన్ దీన్ని నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కాగా ఆదరణను సొంతం చేసుకోలేపోయింది.

